www.samasamajam.in

# సమ సమాజం

ప్రశ్నించే అక్షరం... ప్రజలకోసం... తెలుగు దిన పత్రిక

తెలంగాణ | మంగళ వారం, 23 ఆగస్టు 2022 | ఎడిటర్ : గోసుకొండ వృద్విరాజు | సంపుటి - 07, సంచిక-131 | పేజీలు - 4 వెల రూ. 5/-

Published From Hyderabad Circulated by Hyderabad, Rangareddy, Nalgonda, Karimnagar, Warangal, Mahaboobnagar, Kammam, Medak



# మేలుకో... మునుగోడు బిడ్డా !

# రాజగోపాల్‌రెడ్డి భుజంపై గుజరాతీ తుపాకీ

## గుజరాతీల చెప్పులు మోస్తున్న బండి సంజయ్ ఆత్మ గౌరవం కోసం పోరాడి తెచ్చుకున్న తెలంగాణలో కాషాయపు బానిసలు

దళితులు అనే ట్యాగ్‌లైన్ తలిగించి, వారిని సామాజిక అంటరాని వారిగా చిత్రీకరిస్తూ దశాబ్ధాల కాలంగా బీజేపీ పార్టీ ప్రాపగండను శృష్టిస్తూనే ఉంది. దళితులుగా పిలువబడే వారి ఇండ్లలో కాఫీ తాగడం అంటే గొప్ప ఘనకార్యానికి పూనుకున్నట్లు సిగ్గుమాలిన వేశాలు వేస్తుంది బీజేపీ పార్టీ. కులరక్కసి మూకలైన బీజేపీ పార్టీ, మతోన్మాద కోరలు చాచి ప్రజాపాలనపై పంజ విసురాలని కుట్రలు చేస్తుంది.

ప్రజల స్వావలంభన కోసం, జన సాధికరత దశగా అడుగులు వేయాల్సిన బీజేపీ ఊసరవల్లిలా తన రూపాన్ని మార్చి రకరకాల ఎత్తులు వేస్తూ, జిత్తులు చేస్తున్న బీజేపీ పార్టీకి తెలంగాణ సమాజం బుద్ధి చెప్పాల్సిన రోజులు రాబోతున్నాయి. మునుగోడుకు ఉపఎన్నిక వస్తే మేలుకో మునుగోడు బిడ్డా మేలుకో...!. నీ ఓటు అనే ఆయుధంతో తెలంగాణలో బీజేపీని తునాతునకులు చేసేందుకు మునుగోడు పౌరుషాన్ని చాటుకో.

- 'దళిత కార్యకర్త' ఉంటూ షెడ్యూల్డ్ కులాలను కించపరిచేలా అవమానకర ధోరణితో బీజేపీ పార్టీ
- తెలంగాణలో కుల, మత కల్లోలను రెచ్చగొట్టి అధికారంలోకి రావాలనే దుర్మార్గపు ఆలోచనతో మతోన్మాద బీజేపీ పార్టీ అడుగులు
- కమ్యునిస్టు కంచుకోట, విప్లవాల పురిటిగడ్డపై కాషాయపు కుట్రలను తిప్పి కొట్టేందుకు మునుగోడు ప్రజలు సర్వం సిద్ధం

- గుజరాతీలకు గులాంలా మారిన బండి సంజయ్
- షెడ్యూల్డ్ కులాలను అవమానించేలా అమిత్‌షా వ్యవహారం
- తెలంగాణలో అధికారంలోకి వచ్చేందుకు రాజగోపాల్‌రెడ్డిని పావుగా వాడుకునేందుకు ఎత్తుగడ
- మునుగోడు ఉపఎన్నికలో బీజేపీ గెలిస్తే రాబోయే రోజుల్లో తెలంగాణలో గుజరాతీల రాజ్యం ఏర్పాటైయ్యే ఛాన్స్ ఎక్కువే !.



అమిత్ షా చెప్పులు తొడుగుతున్న బండి సంజయ్



'దళిత కార్యకర్త ఇంట్లో అమిత్‌షా కాఫీ త్రాగాడు'. కుల వివక్షకు మరో రూపం ఈ సందర్భం

**నల్లగొండ, ఆగస్ట్ 20 (సమ సమాజం):** తెలంగాణలో రాజకీయాలు రణక్షేత్రంలా సాగుతున్నాయి. ఓ దిక్కు బీజేపీ రకరకాల ప్రాపగండలతో ప్రత్యర్థి టీఆర్ఎస్‌పై విరుచుకుపడుతుంది. మరో వైపు కేసీఆర్ ధీటైన సమాధానంగా జవాబు ఇస్తూ మునుగోడు ప్రజాదీవెన సభలో కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న విధానలను ఎండగట్టారు. ప్రజా దీవెన సభలో ఉపఎన్నికలో టీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి గెలిపించకపోతే బీజేపీ తనను నియంత్రిస్తుందని కేసీఆర్ తన అంతర్మదనాన్ని ఆవిష్కృతం చేశారు. ఇలాంటి పరిస్థితులలో మేలుకో మునుగోడు బిడ్డా మేలుకో అన్నట్లు ఓటరును సరైన దిశలో ఓటు వెయ్యి అనే సంకేతాలు మునుగోడు ప్రజలకు అందించారు. ఇదిలా ఉంటే ఆదివారం ఏర్పాటు చేసిన మునుగోడు సమరభేరి సభ పేరుతో రాజగోపాల్‌రెడ్డిని బీజేపీ పార్టీలో చేర్చుకోవడం విజయవంతంగా ముగిసింది.

**ఇప్పుడే మొదలైంది అసలు సినిమా..**

ఢిల్లీ కేంద్రంగా వేసిన స్కెచ్‌ను

మిగతా 2వ

# బట్ట కాల్చి మీదేస్తున్న బిజెపి నేతలు

సిఎం కెసిఆర్ కూతురు బద్నాం చేసే కుట్ర ■ ఢిల్లీ లిక్కర్ స్కామ్‌తో సంబంధం లేదు ■ ఎలాంటి దర్యాప్తు చేసుకున్నా అబ్యంతరం లేదు

కేంద్రాన్ని విమర్శిస్తూనే ఉంటామని హెచ్చరిక ■ మీడియాతో ఘాటుగా స్పందించిన ఎమ్మెల్సీ కవిత



**రంగారెడ్డి, ఆగస్ట్22(సమ సమాజం):** బట్టకాల్చిమీద వేయడం బీజేపీ పని అంటూ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విమర్శించారు. ప్రజాస్వామ్యంలో ఇది ఆరోగ్యక పరిణామం కాదన్నారు. దేశవ్యాప్తంగా కక్షపూరిత రాజకీయాలు జరుగుతున్నాయని కల్వకుంట్ల కవిత విమర్శంచారు. రంగారెడ్డి జిల్లా ఎలిమనేడులో ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి నాలుగు రోజులుగా సహస్ర చండీయాగం నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో మంత్రి మల్లారెడ్డితో పాటు కవిత యాగానికి హాజరయ్యారు. అనంతరం విలేకరులతో కవిత మాట్లాడారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో నాకు ఎలాంటి సంబంధం లేదని తేల్చిచెప్పారు. కేసీఆర్ బిడ్డను బద్నాం చేస్తే కేసీఆర్ భయపడుతారేమో అని చూస్తున్నారని, ఇది వ్యర్థ ప్రయత్నమే తప్ప ఇలాంటి వాటికి కేసీఆర్ భయపడరన్నారు. ఏ విచారణ అయినా కేంద్రం చేసుకోవచ్చని చెప్పారు. లిక్కర్ స్కామ్ పై ఏ దర్యాప్తు సంస్థతో అయినా విచారణ చేయించినా తాము సహకరిస్తామన్నారు. ఇటువంటి ఆరోపణలకు, విమర్శలకు తాము భయపడే ప్రసక్తే లేదన్నారు. ప్రశ్నించే వాళ్లపై నిరాధారమైన ఆరోపణలు చేయడం సరికాదన్నారు. బీజేపీ ఎంపీ తనపై చేసిన ఆరోపణలన్నీ నిరాధారమైనవని చెప్పారు. తమను మానసికంగా ఇబ్బంది పెట్టే ప్రయత్నాలు ఎప్పటికీ సఫలం కావన్నారు. బీజేపీ పాలసీలను ప్రశ్నిస్తున్నందుకే తమను ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ప్రస్తుతం దేశంలో కక్షపూరిత రాజకీయాలు నడుస్తున్నాయని ఆరోపించారు. కక్షపూరిత రాజకీయాల్లో భాగంగానే తన పేరును లిక్కర్ స్కామ్ లో

మిగతా 3వ

# ఘనంగా ముగిసిన భారత స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకలు

ఎల్బీ స్టేడియంలో జెండా ఆవిష్కరించిన సిఎం కెసిఆర్

ఉర్రూతలూగించిన శంకర్ మహదేవన్ గానం

**హైదరాబాద్, ఆగస్ట్22(సమ సమాజం):** భారత స్వాతంత్ర్య వజ్రోత్సవ ముగింపు వేడుకలు ఎల్‌బీ స్టేడియంలో అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. వేడుకలకు రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు హాజరయ్యారు. స్టేడియం వద్దకు వచ్చిన సీఎంకు ప్రజాప్రతినిధులు, అధికారులు ఘన స్వాగతం పలికారు. స్టేడియంలో మొదట మహాత్మా గాంధీకి సీఎం కెసిఆర్ నివాళులర్పించారు. అనంతరం జాతీయ జెండాను ఎగురవేసి, జెండావందనం చేశారు. దేశానికి 75 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా ఈ నెల 8 నుంచి రాష్ట్ర ప్రభుత్వం స్వతంత్ర భారత వజ్రోత్సవ వేడుకలు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఆదివారంతో వేడుకలు ముగియనుండగా.. పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేసింది. ముగింపు వేడుకలకు రాష్ట్రం నలమూలల నుంచి ప్రజాప్రతినిధులు తరలివచ్చారు. ఈ వేడుకల్లో భాగంగా వార్సి బ్రదర్స్ నిర్వహించిన ఖవాలి అందరిని మైమరిపించింది. వారి గానానికి అందరూ మంత్ర ముగ్ధులయ్యారు. ఈ వేడుకలను సీఎం కేసీఆర్ తో పాటు పలువురు ప్రముఖులు ప్రత్యక్షంగా వీక్షిస్తున్నారు. వార్సి బద్రర్స్ ప్రఖ్యాతమైన ఖవాలి కళాకారులు. 2014లో కేంద్ర సంగీత నాటక అకాడమీ అవార్డు అందుకున్నారు. ఇప్పుడు ఆ ఉర్దూ సుగంధాన్ని పంచబోతున్నారు. ఇరానీ చాయ్‌లో బన్

మిగతా 2వ



## సంపాదకీయం

# అహంకారం వారి లక్షణంగా మారిందా !

ప్రపంచంలో అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంగా భావించే భారతదేశంలో ఆరోగ్యకరమైన రాజకీయ వాతావ రణం లేకుండా పోతోంది. విషసంస్కృతిని పెంచి పోషిస్తున్నారు. అన్ని వ్యవస్థలతో పాటు మీడియా పైనా నిరంకుశంగా వ్యవహరిస్తున్నారు. అహంకారం పతన హేతవు... ఇది అందరికీ తెలుసు..మోడీ అహం కారమే ఆయనను పతనం చేస్తుందని మొన్నటి మునుగోడు సభలో సిఎం కెసిఆర్ హెచ్చరించారు. ఎనిమిదే ళ్ళలో దేశానికి ఏమిచేయలేదని.. మోడీ అహంకారపూరితంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. నిజానికి ప్రజాస్వామ్యంలో అహంకారం, నిరంకుశం పనికిరాదు. కానీ కెసిఆర్ గురివింద సామెతలా మాట్లాడారు. మోడీ గురించి వేలు చూపినప్పుడు తనవైపు కూడా జనం చూస్తారని గుర్తించలేదు కాబోలు. మోడీయే కాదు, తెలుగు రాష్ట్రాల సిఎంలు కెసిఆర్, జగన్‌లు కూడా అహంకారంలో తక్కువేమీ తినలేదు. దేశంలో మిగతా నేతల సంగతెలా ఉన్నా... మోడీ, కెసిఆర్, జగన్‌లు అహంకారంలో తారాస్థాయికి చేరుకున్నారు. నిరంకుశంలో హిట్లర్, మోస్సోలీలను మించారు. మోడీని ప్రశ్నించే ముందు కెసిఆర్ ఈ విషయాలను తనకు తానుగా ప్రశ్నించుకుంటే బాగుండేది. తెలంగాణలో కెసిఆర్‌కు ముందున్న సిఎంలు ఎవరు కూడా ఇంత నిరంకుశంగా లేరు. ఉమ్మడి ఎపిలో చెన్నారెడ్డి లాంటి వారు కూడా ఇంత నిరంకుశంగా పాలించలేదు. ఇప్పుడు విభజన తరవాత అటు కెసిఆర్, ఇటు జగన్ తమ పాలనలో నిరంకుశంగా వ్యవహరించడం తప్ప ఎదుటి పార్టీలను గంజిలో ఈగ తీసినట్లు తీసేస్తూ కుట్ర రాజకీయాలు చేస్తున్నారనడంలో సందేహం లేదు. ప్రజలంటే లెక్కలేదు. డబ్బులంటే లెక్క లేదు. డబ్బుల పందేరం తప్ప వారికి మరోటి తెలియడం లేదు. కేంద్రంతో సహా ఈ రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రజాస్వామ్యం అన్నది లేకుండా పోయింది. ప్రతిపక్ష నేతలు కాలు బయటపెడితే అరెస్టులతో బెదిరిస్తున్నారు. దేశరాజధానిలోనే కాదు,తెలుగు రాష్ట్రాల్లో కూడా సమాచా రాన్ని గుప్పిట్లో బిగించడం, మంత్రులు, అధికారులు తమతో ప్రజలకు నేరుగా సంబంధాలు లేకుండా చేస్తున్నారు. సమాచార హక్కు చట్టాన్ని కూడా నీరుకార్చడం ప్రస్తుతం చూస్తున్నాం. అధికారంలో ఉన్న వారు నిజంగా మంచి పనులు చేస్తే ప్రజలు వారిని దూరం పెట్టరు. వ్యతిరేకంగా కథనాలు రావడానికి ఇష్టపడడం లేదు. అందుకు ప్రధాన కారణం వారి వ్యవహారశైలి తప్ప మరోటి కాదు. పారదర్శకత లేకుండా, ఇష్టారాజ్యంగా, చర్చలకు ఆస్కారం లేకుండా పాలన సాగిస్తున్న ఈ ముగ్గురు నేతలు అహంకారాన్ని నరనరాన జీర్ణించుకున్నారు. ఒంటి స్తంభపు మేడలో నివసిస్తూ ఎవరిని దగ్గరు రాకుండా చేస్తున్నారు. వ్యతి రేకంగా వార్తలు రాసినంత మాత్రాన వారిని బద్ధ శత్రువులుగా పరిగణించడం ఏ ప్రజాస్వామ్యంమో వీరు చెప్పాలి. ఇంతలా అహంకార పూరితంగా ప్రవర్తిస్తున్న నేతలకు ప్రపంచంలో ప్రజలు బుద్ధి చెబుతూనే ఉన్నారు. ఇక బిజెపి విషయానికి వస్తే దేశం అథఃపాతాళానికి పోతున్నా..ప్రజలు నానా అవస్థలు పడుతు న్నా వాటిపై పట్టింపు లేకుండా పాలన సాగిస్తున్నారు. అన్ని రాష్ట్రాల్లో పాగా వేయాలన్న సంకల్పం ఉంటే మంచిదే. అందుకు మంచి పనులు చేస్తే చాలు. ప్రజలకు ఉద్యోగ,ఉపాధి కల్పించి, జిఎస్టీ వాయింపులు లేకుండా చేసి, ధరలను అదుపులో పెట్టగలిగితే ప్రజలే నేరుగా వచ్చి ఓటేసి బిజెపిని అక్కున చేర్చుకుం టారు. ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, గోవా రాష్ట్రాల్లో గెలిచిన ఊపు మీదున్న మహారాష్ట్రలోనూ పాగా వేసింది. అయితే బీహార్‌లో బోల్తా కొట్టింది. ఈ క్రమంలో ఆత్మపరిశీలన చేసుకోవాలి. తమ పాలన అంతా బ్రహ్మాం డంగా ఉందన్న అహంకారంలో ప్రధాని మోడీ ఉన్నారు. ఎంతో గొప్ప సాధించానని అనుకుంటున్నారు. అప్పుడే సంబురపడాల్సిన పనిలేదు. మరో ఏడాదిన్నరలో ఆ పార్టీ ఏడు రాష్ట్రాలలో జరుగ బోయే అసెంబ్లీ ఎన్నికలను ఎదుర్కోవాల్సి ఉంది. ఈ ఎన్నికలకు ముందు బిజెపిని గుప్పిట పట్టిన మోడీ తన అహంకాన్ని తగ్గించుకుని ప్రజలకు చేరువ కావాలి. ఈ అసెంబ్లీ ఎన్నికలు 2024లో జరుగబోయే సార్వత్రిక ఎన్నికలకు సెమీ ఫైనల్ లాంటివి కావడంతో బీజేపీ దక్షతకు అత్యంత కీలకం కానున్నాయి. ఈ ఏడాది చివరలో గుజరాత్, హిమాచల్‌ప్రదేశ్, వచ్చే ఏడాది కర్ణాటక, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, తెలంగాణ అసెంబ్లీ లకు ఎన్నికలు జరుగనున్నాయి. గుజరాత్ ప్రధాని నరేంద్ర మోదీ, హోం మంత్రి అమిత్ షాకు, హిమాచల్ ప్రదేశ్ బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాకు సొంత రాష్ట్రాలు కావడంతో ఈ ఎన్నికలు బీజేపీకి అగ్నిపరీక్ష కానున్నాయి. ఎందుకంటే బిజెపి నాయకత్వం అహంకారపూరిత పాలన కారణంగగా ప్రజలు నలిగిపోతు న్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో పరిస్థితులు బీజేపీకి ఏ మాత్రం అనుకూలంగా లేకున్నా 2024లో జరగ బోయే సార్వత్రిక ఎన్నికల్లో గెలుస్తామని సవాల్ విసురుతున్నారు. తొలినాటి ప్రభుత్వాల పనితీరు, ఆ నాటి సమాజంలోని భావాలు, వాటి మధ్య ఘర్షణలు, ఆ నాటి ఆకాంక్షలు ఇవేవీ నేడు కానరావడం లేదు. పుస్తకా లలో చదువుకుంటే తప్ప, పెద్దలు తమ పిల్లలకు చెబితే తప్ప అలనాటి స్ఫూర్తి తెలిసే అవకాశం తక్కువ. 1960, 70 దశకాలలో యువకులుగా, నడివయస్కులుగా ఉన్నవారి విషయం వేరు. ఆశాభంగాల, ఆవేశాల తరం అది. ప్రజాస్వామ్యాన్ని, హక్కులను, న్యాయాన్ని ప్రభుత్వాన్ని, వ్యవస్థను నిలదీసి సాధించు కోవాల నుకున్నారు. ఆ ప్రయత్నంలో ఎన్నో కష్టనష్టాలు, అంతే కాదు, ఎన్నో విజయాలు కూడా ఉండేవి. అత్యవసర పరిస్థితిలో ప్రతిపక్షం అన్నది మొత్తంగా నిర్బంధానికి గురి అయితే, అదును దొరకగానే, జాతి యావత్తు ఆధి పత్యాన్ని గద్దెదించి చూపించింది. పెత్తనం, నియంతృత్వం, ఆధిపత్యం, దౌర్జన్యం చెలాయించిన వారిలో కూడా కొన్ని విలువలు ఉండేవని ఇప్పుడు చెప్పుకోవలసి వస్తోంది. గత ఎనిమిదేళ్లుగా దేశంలో వస్తున్న మార్పులను ఎట్లా అర్థం చేసుకోవాలో తెలియని పరిస్థితి కనిపిస్తోంది. ఈ అహంకారం తొలగి ప్రజల నేరుగా సంబంధాలు పెట్టుకుంటే తప్ప సక్రమమైన,సమగ్ర పాలన అందదు. నాయకలు తమ అహంకాన్ని వీడక పోతే కాలగర్భంలో కలసిపోక తప్పదు. అయితే అప్పటి వరకు ప్రజలకు కూడా బాధలు తప్పవు.

పృధ్విరాజ్ గోసుకొండ
ఎడిటర్

# మేలుకో... మునుగోడు బిడ్డా!

### రాజగోపాల్‌రెడ్డి భుజంపై గుజరాతీ తుపాకీ

(మొదటి పేజీ తరువాయి..) అమిత్‌షా, రాజగోపాల్‌రెడ్డి అనుకున్నట్లు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. మునుగోడు ఉప ఎన్నికలలో రాజగోపాల్‌రెడ్డి గెలిచేందుకు సకల ప్రయత్నాలు చేస్తున్నారు. రాజగోపాల్‌రెడ్డి గెలిస్తే సాధారణ ఎన్నికలలో సులువుగా బీజేపీ అధికారంలో వచ్చేందుకు దోహదపడుతుందని తహతహ లాడుతుంది. అందుకే తెలంగాణలో అధికారంలోకి వచ్చేందుకు కేసీఆర్ ప్రభుత్వాన్ని కూలదోషేందుకు ఉపఎన్నిక రూపంలో రాజగోపాల్‌రెడ్డి భుజంపై తుపాకి పెట్టి గుజరాతీ కుట్రలతో కేసీఆర్ సామ్రాజ్యాన్ని క్రూలదోసేందుకు అమిత్‌షా అండ్ కో బ్యాచ్ ప్లాన్‌ను రూపొందించారు.

**దళితుల పేరుతో షెడ్యూల్డ్ కులాలను కించపరిచే ధోరణితో బీజేపీ పార్టీ**

కేంద్ర హోమ్ శాఖా మంత్రి అమిత్ షా తెలంగాణకు వచ్చిన ప్రతిసారి దళితుల ఇండ్లల్లో భోజనం పేరుతో విపరీతపు ప్రచారపు ఆర్భాటాలకు పోతారు. దళితుడు అని ఉచ్ఛరిస్తూ.. వారు అంటరాని వారు అనే విధంగా ప్రాపగండను సృష్టిస్తున్న బీజేపీ పార్టీ కులం పేరుతో అనగారిన వర్గాలను అవహేళన చేస్తుంది. వెనుకబడిన తరగతులను దళితులనే ముద్ర వేసి అంటరాని వారు అనే విధంగా వారి జీవితాల్లో చీకట్లు నింపేందుకు కుట్రలు చేస్తుంది.

**గుజరాతీలకు బండి సంజమ్ గులాంగిరి**

కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ, ఎందరో అమరుల త్యాగ ఫలితంగా తెచ్చుకున్న తెలంగాణను గుజరాతీలకు తాకట్టు పెట్టే దుస్థితిని తెలంగాణ బీజేపీ పార్టీ తీసుకొస్తుంది. అలాంటి పరిస్థితులే తెలంగాణలో వస్తే గుజరాత్‌కు గులాంలుగా తెలంగాణ సమాజం మారే ప్రమాదం ఉంది. బండి సంజమ్ ఆదివారం అమిత్‌షా కాళ్లకు చెప్పులను తొడగడంలో ఆంతర్యం ఇలానే అర్థం చేసుకోవచ్చు. రేపటి రోజు బీజేపీకి అధికారం కట్టబెట్టితే బండి సంజయ్ గులాంగా మారి తెలంగాణ రాష్ట్రం గుజరాతీల పాలిత ప్రాంతంగా మారే ప్రమాదం ఉంది.

**మునుగోడు ఉపఎన్నిక బీజేపీకి గుణపాఠం కావాలి**

తన అస్తిత్వం చాటుకునేందుకు కులాల పేరిట, మతాల పేరిట మతకల్లోలను శృష్టించి తెలంగాణ భవిష్యత్తును అందకారంలో నెట్టేందుకు తెలంగాణలో బీజేపీ పార్టీ విశ్వప్రయత్నాలు చేస్తుంది. అధికారంలో వచ్చేందుకు కుల, మతాలను అడ్డుపెట్టుకొని రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తూ ప్రశాంతంగా ఉన్న తెలంగాణలో చిచ్చు పెట్టేందుకు ప్రయత్నాలు కొనసాగిస్తుంది. ఈ దశగా అడుగులు వేసేందుకు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి కాంట్రాక్టుల ఆశ చూపించి తనను హస్తంగా చేసుకొని మునుగోడు ఉపఎన్నికకు బీజేపీ పార్టీ పావులు కదిపింది.

**పోరాటాల పురిటి గడ్డపై మతోన్మాద బీజేపీ**

ఇంతటి కుట్రలకు తెరలేపిన మతోన్మాద బీజేపీ పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలంటే మునుగోడు ఉపఎన్నికలో బీజేపీని ఓడించడం ఒక్కటే మార్గం. లేని పక్షంలో తెలంగాణలో గుజరాతీల రాజ్యం రావడం ఖాయం, తస్మాత్ జాగ్రత్త.

## ఘనంగా ముగిసిన భారత స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకలు



మస్కతి అద్దుకొని తిన్నట్లు కవాలిని ఆస్వాదిద్దామని ప్రముఖ కవి, గాయకుడు, రచయిత దేశపతి శ్రీనివాస్ సభకు తెలియజేశారు. ఇకపోతే స్వరశిఖరం.. భారత బాలీవుడ్ సంగీత దర్శకుడు శంకర్ మహదేవన్ తన గానంతో తుపాను సృష్టించారు. ఎల్బీ స్టేడియంలో వజ్రోత్సవ ముగింపు వేడుకల్లో శంకర్ మహాదేవన్ తన గాత్రంతో అందర్నీ మైమరిపించారు. గణనాయ కాయ పాటతో తన కార్యక్రమాన్ని శంకర్ మహదేవన్ ప్రారంభించారు. ఎవరి పేరు చెబితే యావత్ భారతం సముద్ర తరంగమై ఉప్పొంగుతుందో.. ఎవరి పేరు చెబితే ఒక అద్భుతమైన గానం మన హృదయాల్లో ఆవహిస్తుందో.. ఎవరి పేరు చెబితే యువకులు ఆశ్వాల్లాగా పరుగెడుతారో.. అటువంటి ఓ స్వర మాంత్రికుడు, స్వరగిరి శిఖరం, ముంబై దగ్గరుండే చెంబూరులో జన్మించి, ఐదో ఏట నుంచే సంగీతాన్ని అభ్యసించడం మొదలుపెట్టాడు. శంకర్ మహదేవన్ అంటూ దేశపతి శ్రీనివాస్ సభకు పరిచయం చేశారు. ఆయన గానంతో అందర్నీ మైమరిపించారు. పద్మశ్రీ పురస్కారాన్ని కేంద్ర ప్రభుత్వం అందించింది.

## ఎర్రబెల్లి సమక్షంలో పలువురు టీఆర్ఎస్‌లో చేరిక



**హైదరాబాద్, ఆగస్ట్22(సమ సమాజం):** దేశంలోనే అత్యంత ప్రజాదరణ కలిగిన పార్టీ టీఆర్ఎస్ అని రాష్ట్ర మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. పాలకుర్తి నియోజకవర్గం దేవరుప్పుల, కడవెండిలకు చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మంత్రి ఎర్రబెల్లి సమక్షంలో టీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువాకప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ... కేసీఆర్ లాంటి అనుభవమున్న నేత, అత్యంత ప్రతిభావంతుడైన కేటీఆర్ వంటి నాయకులు మరే పార్టీలో లేరని చెప్పారు. రాష్ట్ర పునర్నిర్మాణంలో భాగస్వాములు కావడానికి యువత ముందుకు రావడం సంతోషంగా ఉందన్నారు. కొత్తగా పార్టీలోకి వచ్చిన వాళ్లకు మంచి భవిష్యత్తు ఉంటుందని, తగిన గుర్తింపు దక్కుతుందని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు హామీ ఇచ్చారు. టీఆర్ఎస్‌లో చేరిన వారిలో దేవరుప్పుల కాంగ్రెస్ పార్టీకి చెందిన ఉప్పుల సోమయ్య, ఉప్పుల మల్లయ్య, ఉప్పుల హరిచంద్రు, బాషిపాక పరశురాములు, ఉప్పుల అంజయ్య, ఉప్పుల మధు, చీటూరు యాదగిరి, చీటూరు రాజ్ కుమార్, బండిపెల్లి నవీన్, బండిపెల్లి ప్రదీప్, బాషిపాక శోభన్ బాబు, జోగు ప్రవీణ్, ఉప్పుల ఎల్లయ్యలు ఉన్నారు. అలాగే కడవెండి గ్రామ పార్టీ కార్యదర్శి బాషిపాక కుమార్, సాంస్కృతిక కార్యదర్శి జీడి నర్సింహా, సిపిఐకి చెందినసులుగురి సురేశ్, కాంగ్రెస్ పార్టీకి చెందిన బాషిపాక కృష్ణ, బాషిపాక యాదయ్య, బెజగం సురేశ్, బాషిపాక వంశీ, దండెంపల్లి అయిలయ్య, తాళ్ళపెల్లి మదార్, దండెంపల్లి మహేశ్ తదితరులు ఉన్నారు.

# అమిత్ షా చెప్పలు మోసిన బండి

**నెట్టింట వైరల్‌గా మారిన వీడియో**
**బండిని విమర్శిస్తూ ట్రోల్ చేస్తున్న నెటిజన్లు**
**తెలంగాణ ఆత్మగౌరవం మంటకలిసిందంటూ కెటిఆర్ ట్వీట్**
**బానిస బతుకీడుతున్నారంటూ అద్దంకి దయాకర్ విమర్శలు**



**హైదరాబాద్, ఆగస్ట్22(సమ సమాజం):** మునుగోడు పర్యటనలో భాగంగా తెలంగాణకు వచ్చిన కేంద్ర మంత్రి అమిత్ షా మొదట సికింద్రాబాద్ మహంకాళి అమ్మవారిని సందర్శించారు. అమ్మవారి దర్శనం చేసుకుని ఆలయం బయటకు అమిత్ షా వచ్చినప్పుడు ఆయన వెంటే ఉన్న భాజపా రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ చేసిన పని చూసి అక్కడున్నవాళ్లంతా ఆశ్చర్యపోయారు. ఆ వీడియో సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. దీనిపై ఓవైపు తెరాస, మరోవైపు నెటిజన్లు మండిపడుతున్నారు. ఆదివారం కేంద్ర మంత్రి అమిత్ షా మునుగోడు పర్యటనకు ముందు సికింద్రాబాద్ మహంకాళి అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారి దర్శనం అనంతరం అమిత్ షా బయటకు వస్తుండగా ఆయన వెంటే ఉన్న భాజపా రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్.. షా కంటే ముందు వెళ్లి ఆయన చెప్పులు తీసినట్లు ఓ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. దీనిపై తెరాస సోషల్ మీడియా ఇంఛార్జ్ గుజరాత్ నాయకులకు ఉరికురికి చెప్పులు తొడగడం తెలంగాణ ఆత్మగౌరవమా..? అంటూ పోస్టు చేయగా.. ఇతర శ్రేణులు ఆ వీడియోను రీ ట్వీట్ చేస్తూ ట్రోల్ చేస్తున్నారు. ఈ వీడియో చూసిన తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ స్వయంగా దీన్ని రీట్వీట్ చేయడంతో రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చ జరుగుతోంది. అటు కాంగ్రెస్ అధికార ప్రతినిధి అద్దంకి దయాకర్ సైతం స్పందించారు. బండి సంజయ్ తెలంగాణ ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టారంటూ ఆయన వీడియో విడుదల చేశారు. దిల్లీ చెప్పులు మోసే గుజరాతీ గులాములను, దిల్లీ నాయకులకు చుక్కలు చూపిస్తున్న నాయకుణ్ని తెలంగాణ రాష్ట్రం గమనిస్తోంది. తెలంగాణ ఆత్మగౌరవాన్ని కించపరిచే ప్రయత్నాన్ని తిప్పిగొట్టి, తెలంగాణ ఆత్మగౌరవాన్ని నిలపడానికి తెలంగాణ సబ్బండ వర్గం సిద్ధంగా ఉంది' అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు. బానిస రాజకీయాలకు బీజేపీ తెర లేపిందని కాంగ్రెస్ నేత అద్దంకి దయాకర్ విమర్శలు గుప్పించారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ... బండి సంజయ్ అమిత్ షా చెప్పులు మోశారన్నారు. తెలంగాణసమాజాన్ని అమిత్ షా కించ పరిచారని మండిపడ్డారు. మునుగోడు ఆత్మగౌరవం చెబుతున్న బీజేపీ ... తెలంగాణ ఆత్మగౌరవాన్ని మోదీ, షా కాళ్ల వద్ద తాకట్టు పెట్టిందని తెలిపారు. భారత రాజ్యాంగం సమానాత్వన్ని ప్రొత్సహిస్తుంటే... బీజేపీ బానిసత్వాన్ని ప్రొత్సహిస్తోందన్నారు. బీజేపీ మనువాదంతో... స్త్రీ సమానత్వాన్ని కోరదని చెప్పారు. బీజేపీ విధానాల వల్లే మునుగోడులో రాజగోపాల్ రెడ్డి తప్ప మరెవరు చేరలేదని అద్దంకి దయాకర్ పేర్కొన్నారు.

# అమిత్ షా చెప్పలు తీసిస్తే తప్పేముందు



**లిక్కర్ స్కామ్‌ను డైవర్ట్ చేసే కుట్ర**
**ఆయన ఓ పెద్దమనిషి..అందుకే అలా చేశా**
**మీడియాతో బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్**

**హైదరాబాద్, ఆగస్ట్22(సమ సమాజం):** కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా పెద్దమనిషి.. ఆయనకు చెప్పులు తీసిస్తే తప్పేముందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ అన్నారు. దీనిని పెద్దగా చిత్రీకరిస్తూ తెలంగాణ ఆత్మగౌరవం అంటూ పెద్దపెద్ మాటలు మాట్లాడుతున్నారని అన్నారు. నిజానికి లిక్కర్ ఇష్యూను డైవర్ట్ చేసేందుకే షాకు చెప్పులు ఇచ్చింది ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. హైదరాబాద్ లో శాంతియుతంగా ఆందోళన చేస్తున్న బీజేపీ కార్యకర్తలపై పోలీసులు, ఎంఐఎం గూండాలు దాడి చేయడాన్ని ఖండిస్తున్నామన్నారు. వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత పరిస్థితు ల్లో హైదరాబాద్‌లో ఎవరూ వ్యాపా రాలు చేసుకునే పరిస్థితి లేదన్నారు. ఇతర రాష్ట్రాలకు చెందిన బిజినెస్ మెన్లు ఇక్కడ వ్యాపారాలు చేయాలం టే భయపడుతున్నారన్నారు. ఒకవేళ బిజినెస్ చేస్తే కేసీఆర్ కుటుంబానికి వాటాలు, కమిషన్లు ఇవ్వాల్సి వస్తుందన్నారు. సీఎం కేసీఆర్ ది మేకపోతు గాంభీర్యం అని ..టీఆర్ఎస్ ప్రభుత్వానికి చమర గీతం పాడేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఢిల్లీ లిక్కర్ స్కాంలో ముమ్మాటికి సీఎం కేసీఆర్ ప్రమేయం ఉందని బండి సంజయ్ ఆరోపించారు. అందుకే ముఖ్యమంత్రి కుటుంబ సభ్యులపై ఆరోపణలు వస్తున్నాయన్నారు. పంజాబ్‌లో లిక్కర్ సిండికేట్ చేసేందుకు కేసీఆర్ ఆ రాష్ట్రానికి వెళ్లినట్టుగా అనుమానం వస్తుందన్నారు. ఢిల్లీ ఒబేరాయ్ హోటల్‌లో ఏం జరిగిందో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ కుటుంబ సభ్యులు లిక్కర్ మాఫియాకు సంబంధించిన వ్యక్తులను కలిశారా లేదా అని ప్రశ్నించారు. లిక్కర్ మాఫియా ఏర్పాటు చేసిన ప్రత్యేక విమానంలో హైదరాబాద్ నుంచి ఢిల్లీకి వెళ్లింది నిజం కాదా అని నిలదీశారు. లిక్కర్ మాఫియాలో కాంగ్రెస్ వ్యక్తుల కూడా ఉన్నట్లు తెలుస్తోందన్నారు. టీఆర్ఎస్, కాంగ్రెస్ కలిసే లిక్కర్ దందా చేస్తున్నారన్నారు. లిక్కర్ స్కాంపై సమగ్ర విచారణ జరిపితే నిజాలు బయటపడతాయన్నారు. లిక్కర్ మాఫియాతో కేసీఆర్ కుటుంబ సభ్యులకు బినామీలు అయినా రామచంద్ర పిళ్ళై, శరత్, సృజన్ రెడ్డి, అభిషేక్ లతో సంబంధాలు ఉన్నాయా లేవా అని బండి సంజయ్ ప్రశ్నించారు. ఈ విషయంపై స్పందించేందుకు మంత్రి కేటీఆర్ ఎక్కడికి పోయారని..ఆయన ఎందుకు ట్వీట్ చేయలేదన్నారు. దీనిపై తప్పించుకోవాలని చూస్తున్నారని మండిపడ్డారు.

# ఎన్టీఆర్ భేటీలో రాజకీయాలకు ప్రాధన్యం లేదు

### చింతూరులో అల్లూరి విగ్రహాన్ని ఆవిష్కరించిన కిషన్ రెడ్డి



**అల్లూరి, ఆగస్ట్22(సమ సమాజం):** హైదరాబాద్‌లో ఆదివారం కేంద్ర మంత్రి అమిత్ షా ను జూ. ఎన్టీఆర్ (ఔ=ఖీ) కలవడం సర్వత్రా ఉత్కంఠకు దారితీసింది. అయితే దీనిపై కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి స్పష్టత నిచ్చారు. ఆర్ఆర్ఆర్ చిత్రంలో ఎన్టీఆర్ నటన నచ్చడంతో అమిత్ షా ఆయనను భోజ నానికి ఆహ్వానించారని చెప్పారు. షా, ఎన్టీఆర్ సినిమా అంశాలే మాట్లాడు కున్నారని, వారి మధ్య రాజకీయ చర్చలు రాలేదని చెప్పుకొచ్చారు. సీనియర్ ఎన్టీఆర్ చరిత్ర.. సినీ, రాజకీయ రంగాలకు ఆయన చేసిన సేవలపైనే ఎక్కువగా చర్చించారని చెప్పారు. అమిత్, ఎన్టీఆర్ భేటీపై విమర్శలకు తాను స్పందిచనని, ఏమైనా ఉంటే వారినే అడగాలని కిషన్‌రెడ్డి అన్నారు. ఎన్టీఆర్ భేటీ వెనుక రాజకీయ ప్రాధన్యత లేదని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వెల్లడించారు. వీరిద్దరి సమావేశం రాజకీయాలకు ఏ మాత్రం సంబంధం లేదని స్పష్టం చేశారు. సినిమాలకు సంబంధించిన చర్చ మాత్రమే జరిగిందని అన్నారు. అల్లూరి జిల్లా చింతపల్లి పోలీసు స్టేషన్‌పై అల్లూరి దాడిచేసి వందేళ్లు పూర్తయిన దృష్ట్యా శత జయంతి ఉత్సవాలను కేంద్ర ప్రభుత్వం, క్షత్రియ సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ ఉత్సవాలకు కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, అర్జున్‌ముండా , ఏపీ డిప్యూటీ సీఎం రాజన్న దొర హాజరయ్యారు. సందర్భంగా 9 అడుగుల అల్లూరి విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం మీడియాతో కిషన్ రెడ్డి మాట్లాడారు. నిన్న తెలంగాణలోని మునుగోడులో నిర్వహించిన బీజేపీ బహిరంగ సభకు హాజరయ్యేందుకు వచ్చిన అమిత్ షా రాత్రి జూనియర్ ఎన్టీఆర్‌తో దాదాపు 30 నిమిషాల పాటు సమావేశమయ్యారు. వీరి సమావేశానికి ప్రాధాన్యత సంతరించుకోవడంతో పాటు పలు రకాల అనుమానాలు వస్తుండడంతో ఇద్దరి భేటీపై కిషన్‌రెడ్డి స్పందించారు.

# కులమతాలకు అతీతంగగా పోరాడిన రాజా బహద్దూర్

### వెంకట్రామా రెడ్డి 154 జయంతి సందర్భంగా నివాళిలో మంత్రి



**మహబూబ్‌నగర్, ఆగస్ట్ 22 (సమ సమాజం):** కుల, మతాలకు అతీతంగా జాతికోసం పాటుపడిన గొప్ప వ్యక్తి రాజా బహదూర్ వెంకట్రామా రెడ్డి అని మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. చదువుకుంటేనే బాగుపడతామని చెప్పిన మహనీయుడన్నారు. కొత్వాల్ రాజా బహదూర్ వెంకట్రామా రెడ్డి 154 జయంతి సందర్భంగా మహబూబ్ నగర్‌లోని ఆయన విగ్రహానికి పూలమాలవేసి మంత్రి శ్రీనివాస్ గౌడ్ నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ.. వెంకట్రామారెడ్డి మహబూబ్ నగర్ జిల్లాలో పుట్టడం ఎంతో గర్వంగా ఉందన్నారు. ఆయన ఒక కులానికి, ఒక మతానికి సంబంధించిన వ్యక్తి కాదని చెప్పారు. జాతి కోసం పాటుపడిన గొప్ప వ్యక్తని, ఆయన అందరివాడని పేర్కొన్నారు. హైదరాబాదులో రెడ్డి హాస్టల్ ఏర్పాటు చేసి అనేకమంది రైతు కుటుంబాల, పేద విద్యార్థులకు విద్య అందించేందుకు కృషి చేశారని గుర్తుచేశారు. ఆయన స్ఫూర్తితోనే అనేకమంది వసతి గృహాలు, భవన్‌లు ఏర్పాటు చేశారని తెలిపారు. అంబేద్కర్, చాకలి ఐలమ్మ, సర్దార్ సర్వాయి పాపన్న, పూలే, పుచ్చలపల్లి సుందరయ్య లాంటి మహనీయులు సమ సమాజం కోసం పాటు పడ్డారన్నారు. వారి ఆశయాలు, భావజాలంతో పేదల కోసం సహాయపడడానికి ప్రతి ఒక్కరు ముందుకు రావాలని సూచించారు. సమాజం కోసం పాటుపడిన మహనీయులను కొన్ని కులాలు, మతాలకే పరిమితం చేయాలనుకోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. మహనీయుల జయంతి, వర్ధంతి వేడుకల్లో అన్నివర్గాలవారు పాల్గొనాలని కోరారు.

# సంజయ్‌రౌత్‌కు ఎదురుదెబ్బ

### జ్యుడీషియల్ కస్టడీ 5 వరకు పొడిగింపు

**ముంబై, ఆగస్ట్22(సమ సమాజం):** పత్రాచాల్ భూ కుంభకోణం కేసుల శివసేన ఎంపీ సంజయ్ రౌత్‌కు మరోసారి ఎదురుదెబ్బ తగిలింది. స్పెషల్ పీఎంఎల్ఏ కోర్టు జ్యుడీషియల్ కస్టడీని వచ్చే నెల 5 వరకు పొడిగించింది. ఈ కేసులో జూలై 31న ఈడీ ఆయనను అరెస్టు చేసిన విషయం తెలిసిందే. దాదాపు ఎనిమిది గంటల విచారణ తర్వాత ఆయనను ఈడీ అదుపులోకి తీసుకొని, అర్ధరాత్రి అరెస్టు చేసింది. ఆ తర్వాత కోర్టులో ప్రవేశపెట్టగా.. ఆగస్టు 4 వరకు వరకు ఈడీ కస్టడీకి పంపింది. అనంతరం మళ్లీ 8 వరకు కస్టడీని పొడిగించింది. అనంతరం ఆయనకు జ్యుడీషియల్ కస్టడీ విధించింది. ప్రస్తుతం మరోసారి కస్టడీని పొడిగిస్తూ ఆదేశాలిచ్చింది.

# కెసిఆర్ రైతు వ్యతిరేకి అనడం జోక్

**నల్ల చట్టాలను తెచ్చి క్షమాపణలు కోరింది ఎవరు?**
**రైతుబంధును కాపీ కొట్టింది ఎవరు**
**అమిత్ షా వ్యాఖ్యలపై మండిపాటు**
**దేశాభివృద్ధికి త్రీ ఐ లు లక్ష్యం కావాలి**
**త్రీ డీల వల్ల నాశనం తప్పదని కెటిఆర్ ట్వీట్**



**హైదరాబాద్, ఆగస్ట్22(సమ సమాజం):** కేంద్ర హోం శాఖ మంత్రి, భాజపా అగ్రనేత అమిత్‌షాను ఉద్దేశిస్తూ ట్విటర్ వేదికగా మంత్రి కేటీఆర్ విమర్శలు సంధించారు. సీఎం కేసీఆర్ రైతు వ్యతిరేకి అన్న షాపై తీవ్రంగా మండిపడ్డారు. అమిత్‌షా కేసీఆర్‌ను రైతు వ్యతిరేకి అనడం ఈ శతాబ్దపు జోక్ అని ఎద్దేవా చేశారు. కేసీఆర్ ప్రవేశపెట్టిన రైతుబంధును కాఫీకొట్టి ప్రధానమంత్రి కిసాన్ యోజన పేరిట ప్రవేశపెట్టారని ట్వీట్ చేశారు. రైతు వ్యతిరేక నల్ల వ్యవసాయ చట్టాలను తీసుకువచ్చి 700 మంది రైతుల ప్రాణాలను బలిగొన్న తర్వాత.. దేశ రైతాంగం తీవ్ర వ్యతిరేకత వల్ల క్షమాపణ చెప్పిన వారెవరని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధానమంత్రి పంటల బీమా పథకంలో చేరలేదని కేసీఆర్‌ను విమర్శిస్తున్న అమిత్‌షా, మరి గుజరాత్ ప్రభుత్వం అదే పథకాన్ని ఎందుకు తిరస్కరించిందో చెప్పాలని ప్రశ్నించారు. ఆ పథకం నుంచి ఎందుకు వైదొలిగిందో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. తమ సొంత రాష్ట్రం గుజరాత్‌లో రైతాంగానికి ఎలాంటి ప్రయోజనం కలిగించని ఆ పథకం తెలంగాణ రాష్ట్రానికి ఏ విధంగా లబ్ది చేకూరుస్తుందో చెప్పాలని ప్రశ్నించారు. ఇప్పటికైనా... అర్ధరహితమైన కపట నాటకాలు వదిలిపెట్టాలని అమిత్‌షాకు కేటీఆర్ సూచించారు. ఇకపోతే కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా రాష్ట్ర మంత్రి కేటీఆర్ ట్విట్టర్ వేదికగా కీలక వ్యాఖ్యలు చేశారు. దేశం అభివృద్ధి చెందాలంటే మూడు 'ఐ'లు కావాలన్నారు. మూడు 'డీ'ల వల్ల ప్రస్తుతం మన దేశ ఆర్థిక వ్యవస్థ విఫలమవుతోందని మండిపడ్డారు. కలిసికట్టుగా కృషి చేస్తే.. సరికొత్త ఆవిష్కరణలు ( ఇన్నోవేషన్) , మౌలిక సదుపాయాలు (ఇన్‌ఫ్రాస్టక్చర్), సమ్మిళిత వృద్ధి (ఇంక్లూసివ్ గ్రోత్)ని దేశం సాధిస్తుందని ఆయన వ్యాఖ్యానించారు. విభజన వాదం (డివిజన్), ఎగతాళి (డెరిషన్), వాగ్దాటి (డెమగోగేరీ)పై అత్యున్నత నాయకత్వం దృష్టిపెడితే.. దేశం విఫలమవుతుందని అభిప్రాయపడ్డారు. ఈ కారణాల వల్లే మన దేశ జీడీపీ విలువ పెరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. 1987 సంవత్సరం నాటికి చైనా, భారత్ ల జీడీపీ విలువ దాదాపు సరి సమాన స్థాయిలో.. చెరో 470 బిలియన్ డాలర్లుగా ఉంది. 2022 సంవత్సరం వచ్చేసరికి లెక్కలు పూర్తిగా మారిపోయాయి. ఈ ఏడాది చైనా జీడీపీ విలువ 16 ట్రిలియన్ డాలర్లు కాగా, భారత జీడీపీ విలువ 3.1 ట్రిలియన్ డాలర్లు మాత్రమే' అని కేటీఆర్ పేర్కొన్నారు. జీడీపీ విలువల గణాంకాలతో నాయిని అనురాగ్ రెడ్డి అనే వ్యక్తి షేర్ చేసిన పోస్ట్ ను .. కేటీఆర్ తన ట్వీట్ కు ట్యాగ్ చేశారు.

# అయ్యా కేసీఆర్ చిన్న స్థాయి ఉద్యోగులపై కోపమా?: బైండ్ల రమేష్

### కేసీఆర్ అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలి

**ఆందోల్-జోగిపేట్, ఆగస్టు 22 (సమ సమాజం):** సంగారెడ్డి జిల్లా ఆందోల్ మండల గ్రామ రెవెన్యూ సహాయకులు సోమవారం 29వ రోజు సమ్మెలో భాగంగా భిక్షాటన చేస్తూ ప్రభుత్వానికి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వీఆర్ఎల రాష్ట్ర జేఏసీ నాయకులు బైండ్ల రమేష్ మాట్లాడుతూ. ఇప్పటికైనా తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని ఆయన కోరారు. మేమేమీ గొంతెమ్మ కోరికలు అడగడం లేదని అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన హామీలను అడుగుతున్నామని ఆ హామీల కోసమే ఈ నిరవధిక సమ్మె చేస్తున్నామని, ఈ సమ్మెలో భాగంగా సోమవారం భిక్షాటన చేస్తూ నిరసన వ్యక్తం చేశామన్నారు. మా ఈ సమ్మె 29 రోజులు గడుస్తున్నా ఏ ఒక్క అధికారులు సైతం మమ్మల్ని పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. అయ్యా సీఎం కేసీఆర్ గారు చిన్న ఉద్యోగులమైనా మమ్మల్ని గుర్తించి మాకు న్యాయం చేసి మీరు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని శతకోటి వందనాలతో వేడుకుంటున్నామన్నారు.

## జోగిపేట లో వీఆర్ఎల భిక్షాటన నిరసన



**ఆందోల్-జోగిపేట్, ఆగస్టు 22 (సమ సమాజం):** పాపం చిన్నస్థాయి ఉద్యోగులకు కష్టం వచ్చింది. అన్ని పనుల్లో మేమున్నామంటూ ముందుండే గ్రామ రెవెన్యూ సహాయకులకు ముఖ్యమంత్రి అసెంబ్లీ సాక్షిగా గౌరవ వేతనంతో కూడిన అన్ని సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా వీఆర్ఏలు నిరవధిక సమ్మె కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఆ సమ్మె 29వ రోజుకు చేరుకున్న ఏ ఒక్క అధికారి స్పందించిన దాఖలాలు లేవని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంగారెడ్డి జిల్లా ఆందోల్ మండల గ్రామ రెవెన్యూ సహాయకులు జోగిపేట పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయం ఆవరణ పక్కన సమస్యలు పరిష్కరించాలంటూ సమ్మె కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో భాగంగా సోమవారం మండల వీఆర్ఎలు తహసిల్దార్ కార్యాలయం నుండి జోగిపేటపట్టణంలోని వ్యాపారులతో పాటు అన్ని ప్రభుత్వ సంస్థలలో భిక్షాటన చేస్తూ వారు నిరసన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మాకు ఇస్తామన్న హామీ నెరవేర్చాలని వారు ఈ సందర్భంగా కోరుతున్నారు.

# ఈ సారి అయినా ఉద్యమ కారులకు చైర్మన్ పదవీ దక్కేనా.?

**ఆందోల్, ఆగస్టు 22 (సమ సమాజం):** జోగిపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఎంపిక కీలకంగా మారింది. గత ఏడు దశాబ్దాలుగా జనరల్ గా ఉంది. కానీ ఈసారి ఎస్సీ రిజర్వుడు అయ్యింది. దీంతో ఈ పదవి కోసం ఆశా వాహుల ప్రయత్నాలు జోరందుకున్నాయి. ఈ మార్కెట్ పరిధిలోకి అందోల్, పుల్కల్, చౌటకూర్, టేక్మాల్ మండలాలు వస్తాయి. ఎలాగైనా మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి దక్కించుకోవాలని ఆశావాహులు జోరుగా పైరవీలు చేస్తున్నారు. మంత్రి హరీష్ రావు, ఆందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ చుట్టూ తిరుగుతూ ఎవ్వరికి వారే ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. ఆందోల్ మండలం నుండి తెలంగాణ మలిదశ ఉద్యమ నాయకులు, మాజీ కౌన్సిలర్ పులుగు గోపాల్, పుల్కల్ మండలం నుండి మధుసూదన్, శ్రీహరి, పల్లె సంజీవయ్య తో పాటు ఒక ఉపాధ్యాయుడు భార్య చైర్మన్ పదవి కొరకు ఎమ్మెల్యే చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. జోగిపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి విషయంలో మంత్రి హరీష్ రావు కి మాత్రం ఉద్యమకారులకు ఈ నామినేటెడ్ పదవి ఇవ్వాలని ఆలోచన ఉన్నట్టు తెలుస్తుంది. బీసీ రిజర్వుడు అయితే టేక్మాల్ కు చెందిన బక్కుల వీరప్ప ను ఎంపిక చేశారు. కానీ రిజర్వుడు ఎస్సీ గా మారడంతో టేక్మాల్ చెందిన దళిత ఉద్యమకారులను గుర్తించి పదవి ఇవ్వాలని మంత్రి హరీష్ రావు, ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ దృష్టికి తీసుకెళ్లారు అని తెలుస్తోంది.జోగిపేట పట్టణానికి చెందిన తొలి మలిదశ ఉద్యమకారుడు పులుగు కిష్టయ్య ఇటీవల అనారోగ్యంతో కన్నుమూశారు. ఆయన పార్టీ నిర్ణయాలకు కట్టుబడి టిఆర్ఎస్ పార్టీ తరఫున ఎమ్మెల్యే టికెట్ సైతం వదులుకున్నారు. ఆయన మన మధ్య లేకున్నా పార్టీకి చేసిన సేవలు మరువలేనివని. ఆయన ఉన్న రోజుల్లో ఏనాడు ఏ పదవి ఆశించలేదు. ఆయన మన మధ్య లేకపోవడం బాధాకరమే అయినా ఆయన లేని లోటు తీర్చలేనిదంటున్నారు పార్టీ ముఖ్య శ్రేణులు. చైర్మన్ పదవి కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్న ఆయన కుమారుడు మలి దశ ఉద్యమ నాయకుడు, మాజీ కౌన్సిలర్ పులుగు గోపాల్ కు మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఇచ్చి ఆయన ఆత్మకు శాంతి చేకూర్చాలని స్థానికులతో పాటు టిఆర్ఎస్ శ్రేణుల్లో కూడా అంతర్మాద ఆలోచనలు ఉన్నాయని చెప్పొచ్చు. ఈ నామినేటెడ్ పదవిని పెద్దలు క్రీస్తు శేషులు పులుగు కిష్టయ్య కుటుంబం వైపే మంత్రి హరీష్ రావు ముగ్గు చూపుతున్నారని సమాచారం. నిర్ణయం నిజం చేయాలని పలువురు ఆశిస్తున్నారు.పులుపు గోపాల్ తో పాటు పుల్కల్ మండలానికి చెందిన మరో ఉద్యమ నాయకుడు పల్లె సంజీవయ్య కూడా ఈ పదవి కోసం తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ పదవి వీరిద్దరిలో ఒకరికి వచ్చే అవకాశం ఉంటుందని స్థానికంగా చర్చ జరుగుతుంది. గోపాల్ కోసం స్థానిక టిఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే పై ఒత్తిడి తెస్తున్నట్లు తెలుస్తోంది. వీరిద్దరూ కూడా మంత్రి హరీష్ రావు, ఎమ్మెల్యే ఆశీస్సులతో పదవి దక్కించుకోవాలని ప్రయత్నిస్తున్నారు. లోకల్ బాడీ ఎన్నికల్లో 50% మహిళలు వివిధ పదవుల్లో ఉండగా ఎస్సీ జనరల్ స్థానంలో తిరిగి మహిళకే ఎంపిక చేస్తారన్న ప్రచారంపై పార్టీ శ్రేణుల నుండి తీవ్ర అసంతృప్తి వ్యక్తం అవుతుంది. సీఎం కేసీఆర్, మంత్రి హరీష్ రావులకి అత్యంత సన్నితుడిగా మెలిగిన పులుగు కిష్టయ్య నేడు మనతో లేకపోవడం తీరని లోటని ఆ లోటు తీర్చాలని పార్టీ పెద్దలు గుర్తు చేసుకుంటున్నారని సమాచారం. పార్టీ పెద్దలతో పాటు మంత్రి హరీష్ రావుల దీవెనలు మాత్రం కిష్టన్న కుటుంబం పై ఉన్నట్లు తెలుస్తోంది. తండ్రిలాగే ఆయన చూపిన బాటలో కుమారుడు గోపాల్ అందరితో ప్రేమాప్యాయలతో కలుపుగోలుగా ఉంటూ పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటారు. ఈ మార్కెట్ కమిటీ కుర్చీ బాధ్యతలు గోపాల్ కి కాకుండా వేరే వారికి మొగ్గు చూపితే పార్టీ కోసం అన్ని వదులుకొని చివరకు తన ప్రాణాలను కోల్పోయిన ఆయనకు పార్టీ పెద్దలు అన్యాయం చేసిన వారవుతారనే వాదనలు సైతం వినిపిస్తున్నాయి. ఏదేమైనా సీఎం, మంత్రి, ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ లు క్రీస్తు శేషులు పులుగు కిష్టన్నని యాధిలో ఉంచుకొని ఆయన కుమారుడు గోపాల్ కి ఈ పదవి కట్టబెడితే మన మధ్యలో లేని కిష్టన్న ఆత్మకు శాంతి చేకూర్చినట్లు అవుతుందని తెరాస శ్రేణులు, ప్రజానీకం ఆశిస్తున్నారు. ఆగస్టు నెలాఖరులోగా జోగిపేట మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం కొలువుతీర నున్నట్లు అన్నట్లు తెలుస్తుంది కావున పార్టీ పెద్దలు మంత్రి హరీష్ రావు కిష్టన్న కుటుంబానికి అవకాశం ఇచ్చి న్యాయం చేస్తారని ఎదురుచూస్తున్నారు.

## అంగరంగ వైభవంగా పెద్దమ్మ తల్లికి బోనాలు



**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 22 (సమ సమాజం):** రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం యాచారం మండలం పరిధిలోని మేడిపల్లి గ్రామం లో కన్నుల పండుగగా బోనాల పండుగ నిర్వహించారు. భారతీయ సంస్కృతిని మరవకుండా తెలంగాణలో ఆడబిడ్డగా పుట్టి ప్రత్యేక అలంకరణలో అంగరంగ వైభవంగా పెద్దమ్మ తల్లికి బోనాలు సమర్పించారు. గత సంవత్సరం నుండి మనందరినీ కాపాడిన పెద్దమ్మ తల్లికి ధూప దీప నైవేద్యాలను పోతురాజుల విన్యాసాలతో అమ్మవారికి బోనం, మొక్కుబడులు చెల్లించారు. గ్రామంలోని ప్రజలందరికీ పెద్దమ్మ తల్లి దీవెన ఎల్లప్పుడూ ఉంటుందని ఆ అమ్మవారి కరుణ కటాక్షంలు గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో ఆయురారోగ్యాలతో సుఖంగా ఉండాలని బోనాలు సమర్పించినట్లు తెలిపారు.

## ముగిసిన సహస్ర చండీ యాగం హాజరైన తుర్కయంజాల్ మున్సిపాలిటీ తెరాస అధ్యక్షులు వేముల మహేందర్ రెడ్డి



**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 22 (సమసమాజం):** సోమవారం ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి స్వస్థలమైన ఎలిమినేడు గ్రామంలోని తన వ్యవసాయ క్షేత్రంలో నిర్వహించినటువంటి శ్రీశ్రీశ్రీ సహస్ర మహా చండీయాగం చివరి రోజు పూర్ణాహుతితో సంపూర్ణంగా పూర్తి కావడం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరై ఎమ్మెల్యే కలిసి అమ్మవారి ఆశీస్సులను తీసుకున్న తుర్కయంజాల్ మున్సిపాలిటీ తెరాస పార్టీ అధ్యక్షుడు వేముల అమరేందర్ రెడ్డి సహస్ర హోమానికి హాజరై ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని సహస్ర యాగం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నక్క రాధిక శ్రీనివాస్ గౌడ్, ప్రధాన కార్యదర్శి కొండూరు వెంకటేష్, ఉపాధ్యక్షుడు సుదర్శన్ రెడ్డి, మాజీ అధ్యక్షుడు దోమలపల్లి మహేందర్, 15వ వార్డ్ తెరాస పార్టీ అధ్యక్షుడు దోమలపల్లి శివ కుమార్, వేముల భాస్కర్ రెడ్డి, రాజేష్ గౌడ్,నర్సింగ్ రావు, సాదు శ్రీను,క్రాంతి కుమార్,యాదగిరి గౌడ్,బాబు,వెంకట్ గాంధీ,రమణ చారి,సద్దాం,వెంకటాచారి,సురేష్ యాదగిరి,ప్రశాంత్,లక్ష్మణ్ నాయక్ ప్రవీణ్,శివ,అశోక్,శంకర్ నాయక్ కొండల్,వీరేశం, అశోక్, రాఘవ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.

## పోచమ్మ దేవాలయానికి తన సొంత ఖర్చులతో ప్రహరీ గోడ ఏర్పాటుచేసిన ఎంపీటీసీ గూడూరు శ్రీనివాస్ రెడ్డి



**కడ్తాల, ఆగస్టు 22 (సమసమాజం):** రంగారెడ్డి జిల్లా కడ్తాలమండల కేంద్రం లోని పోచమ్మ దేవాలయానికి నూతనంగా నిర్మించిన ప్రహరీ,గేటును సోమవారం మాజీ ఎమ్మెల్యే వంశీచంథ్ రెడ్డి సతీమణి చల్లా ఆశ్లేషా రెడ్డి ప్రారంభించారు.ఎంపీటీసీ గూడూరు శ్రీనివాస్ రెడ్డి తన తల్లి గూడూరు పుష్పలమ్మ స్మరకార్థం రూ.1.65 లక్షలతో వాటిని నిర్మించారు. అనంతరం ఆలయంలో పూజలు నిర్వహించారు. ఆలయ సభ్యులు ఆశ్లేషా రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి లను సత్కరించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షుడు బిఖ్యానాయక్, మండల కాంగ్రెస్ అద్యక్షుడు యాట నరసింహ, మండల కో అప్షన్ సభ్యుడు జహంగీర్ బాబా, పీఏ సీఎస్ డైరెక్టర్ చేగురి వెంకటేష్, బీచ్యా నాయక్ ,లక్ష్మయ్య, రామకృష్ణ, ఇమ్రాన్ బాబా, మంకి శ్రీను, మల్లయ్య, భిక్షపతి, చెన్నయ్య, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# నారాయణ విద్యాసంస్థల ముట్టడి

### ధర్నాకు దిగిన ఎబివిపి విద్యార్థులు

హైదరాబాద్, అగస్టు22(ఆర్ఎన్ఎ): మాదాపూర్ లోని నారాయణ విద్యా సంస్థల కార్యాలయాన్ని ఏబీవీపీ విద్యార్థులు ముట్టడించారు. కాలేజీలో బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఏబీవీపీ పిలుపు మేరకు ఇవాళ కార్పొరేట్ కాలేజీల ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ నాయకులు మాట్లాడుతూ... కార్పొరేట్ కాలేజీల ఆగడాలను అరికట్టాలని, అధిక ఫీజును నియంత్రించాలని డిమాండ్ చేశారు. చదువు పూర్తైన విద్యార్థులను అధిక ఫీజుల పేరుతో సర్టిఫికెట్లు ఇవ్వకుండా వేధిస్తున్నారన్నారు. విద్యా సంస్థల్లో బుక్స్, డ్రెస్సెస్ వంటివి అమ్మొద్దని ఉన్నప్పటికీ... కాలేజీలు, పాఠశాలలు ఇవేమీ పట్టించు కోవడంలేదని తెలిపారు. ర్యాంకుల పేరుతో విద్యను వ్యాపారం చేశారని మండిపడ్డారు. నారాయణ కాలేజీలో గాయపడిన విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న కాలేజీలను సీజ్ చేయాలని, కాలేజీ హాస్టళ్లలో ప్రమాణాలు పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# మునుగోడు సభలో సమస్యలపై ప్రస్తావన ఏదీ

**టిఆర్ఎస్, బిజెపిల సభల్లో పరస్పర విమర్శలే**

**మండిపడ్డ కాంగ్రెస్ నేత మహేష్ కుమార్ గౌడ్**



**హైదరాబాద్, ఆగస్ట్22(సమ సమాజం):**మునుగోడులో వేర్వేరుగా నిర్వహించిన సభల్లో సీఎం కేసీఆర్, కేంద్రం మంత్రి అమిత్ షాలు సామాన్యుల గురించి మాట్లాడలేదని, కేవలం రాజకీయం గురించే మాట్లాడారని టిపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. మునుగోడులో గెలిస్తే ఏం చేస్తామని కేసీఆర్ కానీ, అమిత్ షా కానీ చెప్పకపోగా.. ఒకరిపై ఒకరు విమర్శలకు పరిమితమయ్యా రని ఆరోపించారు. కాంగ్రెస్ గెలవకూడదని బీజేపీ, టీఆర్ఎస్‌లు ఒకరినొకరు తిట్టుకుంటూ ప్రజల దృష్టి మరల్చే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. మునుగోడులో బీజేపీకి ఓటు వేసినా ..టీఆర్ఎస్‌ను గెలిపించినా సామాన్యుడికి న్యాయం జరగదన్నారు. ఒక బాధ్యతయుత ఎంపీ, తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్ అమిత్‌షా చెప్పులు మోయడమంటే..తెలంగాణ ఆత్మగౌరవాన్ని అమిత్‌షా కాళ్ల దగ్గర పెట్టడమేనన్నారు. మునుగోడులో కాంగ్రెస్‌కు ఓటు వేస్తేనే సామాన్య ప్రజలకు న్యాయం జరుగుతుంది.టిపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు మల్లు రవి మాట్లాడుతూ.. బీజేపీ గెలిస్తే మోటార్లను మీటర్లు పెడతారని చెప్పడం కొత్తేమి కాదని, సెంటిమెంట్‌తో కేసీఆర్ ఓట్లు వేయించుకోవాలని చూస్తున్నారని పేర్కొన్నారు. పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ అంజన్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ.. కేంద్రం లో కాంగ్రెస్ లేకుంటే తెలంగాణ వచ్చేదా? కాంగ్రెస్ తెలంగాణ ఇవ్వకుంటే కేసీఆర్ ఎక్కడ ఉండే వాడని ప్రశ్నించారు. కేసీఆర్‌కు ఇప్పుడు ఇన్ని వేల కోట్లు ఎలా వచ్చాయి ? రాష్ట్రంలో ప్రతి స్కాం లో టీఆర్ఎస్ నాయకులే ఉన్నారని ఆరోపించారు. ఇదిలావుంటే కేంద్ర మంత్రి అమిత్ షా మునుగోడు బహిరంగసభలో చేసిన వ్యాఖ్యలపై మాజీ పీసీసీ అధ్యక్షుడు పొన్నాల లక్ష్మయ్య తీవ్రంగా స్పందించారు. ప్రజలను రెచ్చగొట్టడంలో బీజేపీ ముందుంటుందని విమర్శించారు. రాష్ట్రానికి కేంద్రం ఏం చేసిందన్న దానిపై అమిత్‌షా మాట్లాడలేదన్నారు. రాజకీయ మీటింగ్‌లకు జనం ఎలా వస్తారో అందరికీ తెలుసన్నారు. కేసీఆర్ అవినీతి పరుడని బీజేపీ చెబుతున్నప్పుడు ఆయనపై కేంద్రం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు.


# మునుగోడు తీర్పు చరిత్రలో నిలిచిపోతుంది

**తెలంగాణ భవిష్యత్ కోసమే ఈ ఉప ఎన్నిక**

**ప్రపంచమంతా మునుగోడు వైపు చూస్తోంది**

**అమిత్ షా సభకు జనం రాకుండా టిఆర్ఎస్ అడ్డుకుంది**

**50వేల మందిని అడ్డుకున్నారని రాజగోపాల్ ఆరోపణ**



**నల్లగొండ, ఆగస్ట్22(సమ సమాజం):** ప్రజలు రాబోయే రోజుల్లో ఇచ్చే తీర్పు చరిత్రలో నిలిచిపోతుందని మాజీ ఎమ్మెల్యే,బిజెపి నేత కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. ఈ ఉప ఎన్నిక వ్యక్తి కోసం స్వార్థం కోసం రాలేదని.. తెలంగాణ భవిష్యత్ కోసం, రాష్ట్రం ప్రజల ఆత్మగౌరవం వచ్చిందని తెలిపారు. ఈ మేరకు నల్గొండలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కోమటిరెడ్డి మాట్లాడుతూ.. మునుగోడు ప్రజలు న్యాయం వైపే నిలుస్తారని ధర్మాన్ని కాపాడతారని అన్నారు. ప్రాణం పోయినా తప్పు చేయను. నాపై అబద్ధపు ప్రచారాన్ని ప్రజలు నమ్మరు. ప్రపంచమంతా మునుగోడు వైపు చూస్తోంది. మునుగోడు ప్రజలు ప్రలోభాలకు లొంగకుండా ధర్మం వైపు ఉంటారని నమ్మకం ఉంది. నాపై ఆరోపణలు చేసేవారికి ఆధారాలు చూపాలని అడుగుతున్నా. సభకు వచ్చే వేలాది మందిని పోలీసులు అడ్డుకున్నారు. పోలీసుల చర్యను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.మునుగోడులో జరిగిన బీజేపీ సభకు ప్రజలు రాకుండా ప్రభుత్వం కుట్రలకు పాల్పడిందని రాజగోపాల్ రెడ్డి ఆరోపించారు. సుమారు 50వేల మందిని సభకు రాకుండా అడ్డుకున్నారన్నారు. ఆదివారం రోజు కూడా పనికి ఆహారం పథకం పెట్టి ప్రజలు రాకుండా చేసేందుకు ప్రయత్నించారని మండిపడ్డారు. అయితే ప్రభుత్వం ఎన్ని కుట్రలు చేసిన ప్రజలు భారీఎత్తున తరలివచ్చి సభను గ్రాండ్ సక్సెస్ చేశారని ఆయన చెప్పారు. సభను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు చెప్పారు. ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు లొంగొద్దని రాజగోపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. ప్రపంచమంతా మునుగోడు వైపు చూస్తోందని.. చరిత్రలో నిలిచిపోయేలా ప్రజలు తీర్పు ఇవ్వబోతున్నారని చెప్పారు. మునుగోడు పోరు ఆత్మగౌరవానికి అహంకానికి మధ్య జరుగుతున్న పోరాటం అన్నారు. కుటుంబ పాలనను అంతమొందించేందుకు తెగించి కొట్లాడతామని స్పష్టం చేశారు. ప్రాణంపోయిన తప్పు చేయనని.. నియోజకవర్గ ప్రజల మద్ధతు తనకున్నట్లు తెలిపారు. ఎన్నికలెప్పుడు వచ్చినా బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. సీఎం కేసీఆర్ మునుగోడుకు చేసిందేమిలేదని రాజగోపాల్ రెడ్డి విమర్శించారు. నియోజకవర్గ సమస్యలను విన్నవించేందుకు అపాయింట్?మెంట్ అడిగితే ఇవ్వలేదని మండిపడ్డారు. పెండింగ్ ప్రాజెక్టులను ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ఎన్నికలొస్తే కేసీఆర్ నిధులు విడుదల చేస్తున్నాడు కాబట్టే రాజీనామా చేశానని చెప్పారు. యుద్ధం మొదలైందని.. మునుగోడు ప్రజలు పార్టీలకు అతీతంగా పోరాడాలని సూచించారు. ఎంతోమంది నన్ను అమ్ముడుపోతుండు అంటున్నారు.. రాజీనామా ఎందుకు చేశానో, పార్టీ ఎందుకు మారానో మీకు తెలుసు, మీ అందరి ఆశీర్వాదం , నమ్మకం, విశ్వాసంతోనే రాజీనామా చేశానని బీజేపీలో చేరిన మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. తన ప్రాణం పోయినా మునుగోడు ప్రజలకు ఇబ్బంది కలిగే పనిచేయనని చెప్పారు. తాను రాజీనామా చేస్తే ఫాం హౌజ్‌లో పండుకున్న కేసీఆర్ మునుగోడుకు వస్తాడని తాను ముందే చెప్పానని ఇప్పుడు అనుకున్నట్లుగానే కేసీఆర్ మునుగోడుకు వచ్చాడని తెలిపారు. మునుగోడులో ఇప్పుడు పెన్షన్‌లు వస్తున్నాయని, గట్టుప్పల్ మండలం వచ్చిందని వివరించారు. తనకు పదవులు ముఖ్యంకాదని, స్వార్థం కోసం రాజీనామా చేసినవాడిని అయితే ఇంట్లోనే ఉండేవాణ్ని ఉప ఎన్నికలకు ఎందుకు వస్తానని ప్రశ్నించారు. మీ భవిష్యత్, మీ పిల్లల భవిష్యత్, తెలంగాణ భవిష్యత్ కోసం పోరాడుతున్నానని చెప్పారు. బీజేపీ ద్వారానే తెలంగాణకు న్యాయం జరుగుతుందన్నారు. అభ్యర్థిని కూడా ప్రకటించలేని పరిస్థితి కేసీఆర్‌ది అని విమర్శించారు. కేసీఆర్ మూటలు పంపితే ఆయన మనుషులు నాయకులను కొనుగోలు చేస్తున్నారని, కానీ, ప్రజలంతా తమవెంటే ఉన్నారని తెలిపారు. ఈడీ , సీబీఐ అంటూ మాట్లాడుతున్నాడని, తప్పు చేయనప్పుడు కేసీఆర్ ఎందుకు భయపడుతున్నాడని పేర్కొన్నారు. తప్పు చేశావ్ కాబట్టే భయపడుతున్నావ్ అని అన్నారు.

# బిజెపి నేతలపై కోర్టుకెక్కే ఆలోచనలో కవిత

### న్యాయకో విదులతో చర్చిస్తున్నట్లు సమాచారం

**హైదరాబాద్, ఆగస్ట్22(సమ సమాజం):** ఢిల్లీ మద్యం విధానంలో తనపై నిరాధారణమైన ఆరోపణలు చేసిన బీజేపీ నేతలపై నిజామాబాద్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పరువు నష్టం దావా వేయనున్నారు. బీజేపీ ఎంపీ పర్వేష్ వర్మ, మాజీ ఎమ్మెల్యే మంజిందర్ సిర్సాపై పరువు నష్టం దావా వేయడంతో పాటు నిరాధార ఆరోపణలు చేసినందుకు వ్యతిరేకంగా ఇంజక్షన్ ఆర్డర్ ఇవ్వాలని కవిత కోర్టును ఆశ్రయించ నున్నారు. ఇప్పటికే న్యాయ నిపుణులతో కవిత చర్చలు జరుపుతుండగా.. తర్వాత కోర్టును వెళ్లనున్నారు. దేశవ్యాప్తంగా కక్షపూరిత రాజకీయాలు జరుగుతున్నాయని ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విమర్శంచారు. బీజేపీ తనపై చేసిన ఆరోపణలు పూర్తిగా నిరాధారమన్నారు. తాను మానసికంగా కుంగిపోతానని అనుకుంటున్నారన్నారు. బట్టకాల్చిమీద వేయడం బీజేపీ పని విమర్శించారు. ప్రజాస్వామ్యంలో ఇది ఆరోగ్యక పరిణామం కాదన్నారు. బిల్కిస్ బానో, ఇతర అంశాలపై కేంద్రాన్ని ప్రశ్నిస్తూనే ఉంటామని స్పష్టం చేశారు. బిల్కిస్ బానో, ఉద్యోగాలు లాంటి విషయాలపై జవాబు చెప్పకుండా, ప్రతిపక్షాల మీద ఇలాంటి ఆరోపణలతో బురద చల్లాలనే వైఖరి బాగాలేదు.. దీన్ని ప్రజలంతా గమనించాలన్నారు. కేంద్రంపై పోరాటంలో వెనక్కి తగ్గేది లేదన్నారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో తనకు ఎలాంటి సంబంధం లేదని తేల్చిచెప్పారు. కేసీఆర్ బిడ్డను బద్నాం చేస్తే కేసీఆర్ భయపడుతారేమో అని చూస్తున్నారని, ఇది వ్యర్థ ప్రయత్నమే తప్ప ఇలాంటి వాటికి కేసీఆర్ భయపడరన్నారు. ఏ విచారణ అయినా కేంద్రం చేసుకోవచ్చని చెప్పారు. కేసీఆర్‌ను మానసికంగా వేధించాలంటే తెలంగాణ ప్రజలు ఒప్పుకోరన్నారు.ప్రజల పక్షాన పోరాటం చేస్తున్నాం.. ఎవరికీ భయపడేది లేదన్నారు. కేసీఆర్ కుమార్తెను కాబట్టే నా పైనా ఆరోపణలు చేస్తున్నారని ఆరోపించారు. నిరాధార ఆరోపణలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఎంత ఒత్తిడి చేసినా వెనక్కి తగ్గేది లేదని పేర్కొన్నారు. ఉద్యమ సమయంలోనూ కేసీఆర్‌పై అనేక ఆరోపణలు చేశారని, మొక్కవోని దీక్షతో సీఎం కేసీఆర్ ఉద్యమాన్నినడిపించారన్నారు. మొక్కవొని ధైర్యంతో, మడమ తిప్పకుండా ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేసిన వ్యక్తులం అన్నారు. ఇలాంటి వాటికి భయపడేది లేదని, భారతదేశం ఎలా అభివృద్ధి చెందాలి అనే కలతో, ఎజెండాతో సీఎం కేసీఆర్ గారు ముందుకెళ్తున్నారు. మేమంతా వారు చూపించిన బాటలోనే నడుస్తామని, భయపడేది లేదన్నారు.

# సంకల్ప మార్గంలో సాగాలి! (ఆధ్యాత్మికచింతన)

**తిరుమల, ఆగస్ట్ 22 (సమ సమాజం):** విశ్వంలో భాగమైన ప్రతీ జీవికి ఏదో ఒక విశిష్టమైన ప్రజ్ఞ ఉంటుంది. ప్రజ్ఞానం బ్రహ్మ అన్నది వేదవాక్కు. తనసృష్టిలో జీవులన్నీ వాటివాటి ప్రజ్ఞతో పరస్పరం సహకరించుకుంటూ ఆనందంగా ఉండాలని, । లోకాస్సమస్తా సుఖినోభవంతు అని సృష్టికర్త ఆశించడం సహజం. ఆయన సంకల్ప మార్గంలో సాగడమే ఆధ్యాత్మిక పరమావధి. మన సంకల్పం పరమాత్మ సంకల్పానికి అనుగుణంగా ఉన్నంత కాలం మనకు ఆయన దివ్యశక్తి తోడవుతుంది. ఆధ్యాత్మిక శక్తిప్రదాత ఎవరో తోడున్నారనే విశ్వాసంతో ఏ పని చేపట్టినా విజయం పొందగల మనోస్థైర్యం కలుగుతుంది.పరమాత్మ ప్రమేయం లేకుండా ఏ కార్యమూ జరగదు. తాము ఉన్నత స్థితికి చేరాలంటే కేవలం తమ ప్రజ్ఞే కాదు, పరమాత్మ దివ్యానుగ్రహం సైతం పొందాలని గ్రహించడమే వివేకం. అది సాధించడానికి తగిన కర్తవ్య నిర్వహణతో జీవించాలి. అప్పుడే మానవ జన్మ ప్రాప్తించిన నిమిత్త కారణానికి న్యాయం చేసినట్లు అవుతుంది.చెట్టు నుంచి కోసి తినే పండు కడుపు నింపుతుంది. దానితో ఒక్కరి ఆకలి మాత్రమే తీరవచ్చు. అంతకంటే మరే అనుభూతినీ ఇవ్వదు. అదే పండును దేవుడికి నివేదన చేస్తే ప్రసాదం అవుతుంది. చిన్న ముక్కలుగా చేసి ఎందరికి పంచినా స్వీకరించే వారందరికీ 'భగవంతుడి అనుగ్రహం పొందగలిగాం' అనే అనుభూతికి లోనయేట్టు చేస్తుంది. ఆ తృప్తి జీవితాన ఉత్సాహాన్ని నింపుతుంది.

# ద్రవ్యోల్బణం, నిరుద్యోగంపై మాట్లాడండి

### కేంద్రాన్ని నిలదీసిన ఆప్ చీఫ్ కేజ్రీవాల్

**న్యూఢిల్లీ,ఆగస్ట్22(సమ సమాజం):** కేంద్ర ప్రభుత్వం ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజీవ్రాల్ విమర్శలు గుప్పించారు. ద్రవ్యోల్బణం, నిరుద్యోగంతో సహా అనేక సమస్యలపై కేంద్రాన్ని నిలదీసిన ఆయన.. ఈ దేశం ఎలా పురోగమిస్తుందన్నారు. 'ఈ వ్యక్తులు సీబీఐ-ఈడీ ఆడుతూ ప్రభుత్వాలను పడగొట్టడంలో బిజీగా ఉంటే.. ప్రజలు తమ సమస్యల గురించి ఎవరితో మాట్లాడుతారు' అన్నారు. 'రూపాయి పడిపోతోంది. ద్రవ్యోల్బణంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. నిరుద్యోగం ఎక్కువగా ఉన్నది. ఈ వ్యక్తులు సీబీఐ-ఈడీ ఆడుతున్నారు. ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాలను పడగొట్టడంలో, రోజంతా వ్యాపారం చేయడంలో బిజీగా ఉన్నారు' అని విమర్శించారు. ఇదిలా ఉండగా.. 2024 లోక్‌సభ ఎన్నికల్లో ప్రధాని మోదీకి, ఆప్ అధినేత కేజీవ్రాల్‌కు మధ్యే పోటీ ఉంటుందని ఢిల్లీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియా పేర్కొన్న సంగతి తెలిసిందే. ప్రజలు మోడీకి ప్రత్యామ్నాయంగా కేజీవ్రాల్‌ను చూస్తున్నారన్నారు.

# అబద్ధాలతో రైతులను తప్పుదోవ పట్టించేయత్నం

**డిస్కంలకు 50వేల కోట్ల అప్పులతో దివాళా**

**వాటిని కప్పి పుచ్చుకునేందుకే అబద్ధాలు**

**సిఎం కెసిఆర్ తీరుపై మండిపడ్డ బండి సంజయ్**



**హైదరాబాద్, ఆగస్ట్22(సమ సమాజం):** మోటార్లకు మీటర్లు అంటూ కేసీఆర్ ప్రజలను తప్పుదోవ పట్టిస్తు న్నారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ విమర్శించారు. మోటార్లకు మీటర్లు పెట్టాల్సిన అవసరం లేదని కేంద్రం చేసిన చట్టంలో స్పష్టంగా ఉందన్నారు. కేసీఆర్ చెప్పేటివన్నీ అబద్ధాలని.. కేసీఆర్ ఆలోచన వెనుక పెద్ద కుట్ర దాగివుందని ఆరోపించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఎప్పుడూ నిజం చెప్పరు, నోరు విప్పితే అబద్ధాలే చెబుతారని బండి సంజయ్ అన్నారు. భాజపా వస్తే మీటర్లు పెడతారని కేసీఆర్ బెదిరిస్తున్నారని మండిపడ్డారు. మోటార్లకు మీటర్లు అక్కర్లేదని నిరూపిస్తామని సంజయ్ పేర్కొన్నారు. రైతుల్ని భాజపా ఇబ్బంది పెడుతున్నట్లు ఆధారాలు చూపించగలరా అని ప్రశ్నించారు. మోటార్లకు మీటర్లు పెట్టాలనే కేసీఆర్ ఆలోచన వెనుక కుట్ర ఉందని బండి సంజయ్ ధ్వజమెత్తారు. ఉచిత విద్యుత్ ఇవ్వడం కేసీఆర్‌కు చేతకావట్లేదు.. రాష్ట్రం ఆర్థికంగా దివాళా తీసింది.. ప్రభుత్వం దగ్గర పైసల్లేవు అని బండి సంజయ్ వ్యాఖ్యానించారు. విద్యుత్ సంస్థల వద్ద రూ.50 వేల కోట్లు అప్పు చేశారు.. అప్పు తీర్చకపోతే రాష్ట్రంలో డిస్కంలన్నీ కుప్పకూలే పరిస్థితి ఏర్పడిందని సంజయ్ పేర్కొన్నారు. దీనిని కప్పిపుచ్చుకునేందుకు బీజేపీ అధికారంలోకి వస్తే బాయికాడ మీటర్లు పెడ్తరని రైతులను కేసీఆర్ తప్పదోవ పట్టిస్తున్నారన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో రైతులను ఇబ్బంది పెడుతున్నట్లు కేసీఆర్ నిరూపించగలడా అని ప్రశ్నించారు. ఉచిత కరెంట్ ఇవ్వడం కేసీఆర్‌కు చేతగావడంలేదని బండి సంజయ్ విమర్శించారు. కరెంట్ ఛార్జీలు పెంచి ప్రజలపై ప్రభుత్వం భారం మోపుతోందని మండిపడ్డారు. కరెంట్ కొనుగోలు పేరుతో రాష్ట్రంలోని విద్యుత్ సంస్థల వద్ద 50 వేల కోట్ల అప్పు చేశారని.. ఇప్పుడా అప్పు తీర్చకపోతే రాష్ట్రంలోని డిస్కంలన్నీ కుప్పకూలే పరిస్థితి ఏర్పడిందన్నారు. దుబ్బాక, హుజూరాబాద్ ఉపఎన్నికల సందర్భంగా సీఎం కేసీఆర్ కేంద్రంపై విషప్రచారం చేసినా ప్రజలు పట్టించుకోలేదన్నారు. ప్రజలను అరిగోస పెడుతూ..రాష్ట్రాన్ని దివాళా తీయించిన కేసీఆర్ పాలనపై పోరాడాల్సిన కాంగ్రెస్, కమ్యూనిస్టులు పూర్తిగా దిగజారిపోయారని ఆరోపించారు. కమ్యూనిస్టులు ఎర్రగులాబీలుగా మారి కేసీఆర్ చంకన చేరారని విమర్శించారు.

# బట్ట కాల్చి మీదేస్తున్న బిజెపి నేతలు

(మొదటి పేజీ తరువాయి..)తెరపైకి తీసుకొచ్చారని ఎమ్మెల్సీ కవిత అన్నారు. బీజేపీ తనపై చేసిన ఆరోపణలు పూర్తిగా నిరాధారమన్నారు. తాను మానసికంగా కుంగిపోతానని అనుకుంటున్నారని,కానీ ఆరోపణలను సహించేది లేదన్నారు. బిల్కిస్ బానో, ఇతర అంశాలపై కేంద్రాన్ని ప్రశ్నిస్తూనే ఉంటామని స్పష్టం చేశారు. బిల్కిస్ బానో, ఉద్యోగాలు లాంటి విషయాలపై జవాబు చెప్ప కుండా, ప్రతిపక్షాల మీద ఇలాంటి ఆరోపణలతో బురద చల్లాలనే వైఖరి బాగాలేదు.. దీన్ని ప్రజలంతా గమనించాలన్నారు. కేంద్రంపై పోరాటంలో వెనక్కి తగ్గేది లేదన్నారు. కేసీఆర్‌ను మానసికంగా వేధించాలంటే తెలంగాణ ప్రజలు ఒప్పుకోరన్నారు. ప్రజల పక్షాన పోరాటం చేస్తున్నాం.. ఎవరికీ భయపడేది లేదన్నారు. కేసీఆర్ కుమార్తెను కాబట్టే నా పైనా ఆరోపణలు చేస్తున్నారని ఆరోపించారు. నిరాధార ఆరోపణలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఎంత ఒత్తిడి చేసినా వెనక్కి తగ్గేది లేదని పేర్కొన్నారు. ఉద్యమ సమయంలోనూ కేసీఆర్‌పై అనేక ఆరోపణలు చేశారని, మొక్కవోని దీక్షతో సీఎం కేసీఆర్ ఉద్యమాన్నినడిపించారన్నారు. మొక్కవోని ధైర్యంతో, మడమ తిప్పకుండా ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేసిన వ్యక్తులం అన్నారు. ఇలాంటి వాటికి భయపడేది లేదని, భారతదేశం ఎలా అభివృద్ధి చెందాలి అనే కలతో, ఎజెండాతో సీఎం కేసీఆర్ గారు ముందుకెళ్తున్నారు. మేమంతా వారు చూపించిన బాటలోనే నడుస్తామని, భయపడేది లేదన్నారు. ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ స్కాం వెనక తెలంగాణ సీఎం కేసీఆర్ కుటుంబ సభ్యుల హస్తం ఉందని వెస్ట్ ఢిల్లీ బీజేపీ ఎంపీ పర్వేశ్ సాహిబ్ సింగ్ వర్మ చేసిన ఆరోపణలపై ఎమ్మెల్సీ కవిత స్పందించారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్ తో తనకు ఏ మాత్రం సంబంధం లేదని చెప్పారు. తనను ఇబ్బంది పెట్టి సీఎం కేసీఆర్ ను భయపెట్టాలని చూస్తున్నారని అన్నారు. కేసీఆర్, ఆయన కుటుంబ సభ్యులపై గతంలో కూడా చాలా ఆరోపణలు వచ్చాయని, కానీ వాటన్నింటికి ఎప్పుడూ భయపడ లేదు. దేశ అభివృద్ధిని కాంక్షిస్తూ సీఎం కేసీఆర్ ముందుకెళ్తున్నారని, ఆయన వెంట తామంతా ఉంటామ న్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలకు కేసీఆర్, కేసీఆర్ కుటుంబ సభ్యులు ఎలాంటి వారో తెలుసన్నారు. కొన్ని ఏజెన్సీలను, మీడియా సంస్థలను వాడుకుని తమను టార్గెట్ చేయాలనుకుంటున్నారని ఆరోపించారు. ఢిల్లీలోని ఒబెరాయ్ హోటల్‌లో ఢిల్లీ డిప్యూటీ సీఎం, ఎక్సైజ్ శాఖ మంత్రి మనీశ్ సిసోడియాతో కేసీఆర్ కుటుంబసభ్యులు భేటీ అయ్యారని, అక్కడే వారికి డీల్ కుదిరిందని బీజేపీ ఎంపీ పర్వేశ్ సాహిబ్ సింగ్ వర్మ ఆరోపించారు. ఢిల్లీ ఒబెరాయ్ హోటల్లో ఆరు నెలల పాటు సూట్ రూం బుక్ అయి ఉందని ఎంపీ పర్వేశ్ సాహిబ్ సింగ్ వర్మ తెలిపారు. కేసీఆర్ కుటుంబ సభ్యులు, సిసోడియా, ఎక్సైజ్ కమిషనర్, లిక్కర్ మాఫియాకు చెందిన వ్యక్తులు, ఎక్సైజ్ అధికారులు హోటల్ రూంలో భేటీ అయి డీల్ గురించి చర్చలు జరిపారని ఆరోపించారు. 'తెలంగాణలో లిక్కర్ మాఫియాకు చెందిన ఓ వ్యక్తి ఏర్పాటు చేసిన ప్రైవేటు విమానంలో కేసీఆర్ కుటుంబ సభ్యులు ఢిల్లీ వచ్చేవారు. ఒబెరాయ్ హోటల్లో సూట్ రూం బుక్ చేసింది కూడా ఈ లిక్కర్ మాఫియా వ్యక్తే. ఢిల్లీ సీఎం కేజ్రీవాల్, డిప్యూటీ సీఎం మనీశ్ సిసోడియాతో కలిసి ఆయనే ఈ పాలసీని రూపొందించారు. పంజాబ్, తెలంగాణ, పశ్చిమ బెంగాల్లో ఇదే లిక్కర్ పాలసీ అమలవుతోంది' అని వర్మ చెప్పారు. కేసీఆర్ కుటుంబ సభ్యులు, ఢిల్లీ ఎల్1 లైసెన్స్ హోల్డర్లు, తమ వ్యక్తులను ఢిల్లీలో ఏర్పాటు చేసుకున్నారని పర్వేశ్ వర్మ ఆరోపించారు. డీల్‌లో ఫస్ట్ ఇన్ స్టాల్మెంట్ కింద సిసోడియాకు రూ. 150 కోట్లు ఇచ్చారని, తెలంగాణ నుంచి వచ్చిన వారే ఈ సొమ్మును ముట్టజెప్పారని తెలిపారు. 'ఎల్1 కమిషన్ ముందుగా మేము తీసుకుంటాం. లాభాలూ తీసుకుంటాం. ఆ తర్వాతే మీరు తీసుకోవాలి' అని సిసోడియా డీల్ కుదుర్చుకున్నట్టు ఆయన చెప్పారు. కేసీఆర్ కుటుంబ సభ్యులతో భేటీ అయ్యారా? లేదా? ఒబెరాయ్ హోటల్ లో వారిని కలిశారా లేదా? అనే ప్రశ్నలకు సిసోడియా సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా సిసోడియా కోర్టు ముందు నిజాలు ఒప్పుకుని, ప్రజలకు క్షమాపణ చెప్పాలన్నారు. అంతకుముందు.. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లోని ఎలిమినేడు గ్రామంలో టీఆర్ఎస్ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో చండీయాగం నిర్వహించారు. పూర్ణాహుతి కార్యక్రమంలో మంత్రులు మల్లారెడ్డి, సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్యే సుధీర్ రెడ్డితో పాటు ఎమ్మెల్సీ కవిత కూడా పాల్గొన్నారు.

# కెసిఆర్ కుటుంబానికి ఇడి విచారణ తప్పదు

**కవిత బండారం కూడా విచారణలో బయటపడుతుంది**

**హెచ్చరించిన బిజెపి నేత మురళీధర్ రావు**



**హైదరాబాద్, ఆగస్ట్22(సమ సమాజం):** కేసీఆర్ కుటుంబం ఈడీ విచారణకు సిద్ధంగా ఉండాలని బీజేపీ నేత మురళీధర్ రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. వారు చేసిన అవినీతి అక్రమాలపై విచరణ తప్పదని అన్నారు. ఇది తెలిసే సిఎం కెసిఆర్ పదేపదే ఇడి బెదరింపులు అంటూ మాట్లాడుతున్నారని మండి పడ్డారు. సోమవారం ఆయన మాట్లాడుతూ... చేసిన అవినీతి నుంచి కేసీఆర్ కుటుంబం తప్పించుకోలేద న్నారు. ఢిల్లీ లిక్కర్ స్కాంలో కవిత పాత్ర ఏంటనేది విచారణలో తేలుతుందని అన్నారు. తప్పును కప్పిపుచ్చుకోవటానికి కవిత బీజేపీపై ఆరోపణలు చేయటం తగదన్నారు. అమిత్ షా, జూ ఎన్టీఆర్

భేటీపై.. మాట్లాడుతూ భవిష్యత్‌లో ఏమైనా జరగొచ్చని చెప్పుకొచ్చారు.అమిత్‌ష, జూ ఎన్టీఆర్ మధ్య భేటీలో రాజకీయ పరమైన అంశాలు కూడా చర్చకు వచ్చి ఉండవచ్చన్నారు. రజాకార్ల ఫైల్స్ సినిమా రావాలని ప్రతి హిందువు కోరుకుంటున్నారని తెలిపారు. మునుగోడు ఉప ఎన్నిక తెలంగాణ రాజకీయాలను మార్చబోతోందని మురళీధర్ రావు పేర్కొన్నారు. ఇక్కడ బిజెపి గెలుపును ఎవ్వరూ ఆపలేరని అన్నారు. ప్రజలు టిఆర్ఎస్‌కు బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. కెసిఆర్ కుటుంబ పాలనతో తెలంగాణ ప్రజలు విసిగిపోయి ఉన్నారని అన్నారు.

# కృష్ణయ్య హంతకులను కఠినంగా శిక్షించాలి

**కుటుంబాన్ని పరామర్శించిన మాజీమంత్రి తుమ్మల**

**ఖమ్మం,ఆగస్ట్22(సమ సమాజం):** ఇటీవల జరిగిన తమ్మినేని కృష్ణయ్య హత్యను తీవ్రంగా ఖండిస్తున్నానని టీఆర్ఎస్ మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఖమ్మం జిల్లా తెల్దారుపల్లిలోని కృష్ణయ్య కుటుంబసభ్యులను పరామర్శించిన నాగేశ్వరరావు.. కృష్ణయ్యను హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలని ప్రజలందరు కోరుతున్నారన్నారు. ఈ రోజుల్లో కూడా ఇలాంటి ఘాతుకానికి పాల్పడటం దురదృష్టకరమని చెప్పారు. అధికారులు, పోలీసులు వారి మీదున్న నమ్మకాన్ని , బాధ్యతను గుర్తించి వారి విధులు నిర్వహించాలని కోరారు. కృష్ణయ్య హత్యను సమర్థిస్తే ఆయన అంతరాత్మ ఘోషిస్తుందన్నారు. వ్యవస్థల న్యాయం తరుపున ఉండి కేసును ఇన్వెస్టిగేషన్ చేసి దోషులను శిక్షించాలని ఈ సందర్భంగా నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. ప్రభుత్వం కూడా ఇలాంటి చర్యలను ప్రోత్సాహించదన్న ఆయన.. దోషులకు శిక్ష పడేందుకు నాసాయ శక్తులా ప్రయత్నిస్తానని స్పష్టం చేశారు. ఖమ్మం జిల్లాలో సంచలనం సృష్టించిన తమ్మినేని కృష్ణయ్య హత్య కేసులో పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. కాగా ఈ కేసులో కొందరు నిందితులు అరెస్టయ్యారని వస్తున్న ప్రచారంపై పోలీసులు ఇంకా క్లారిటీ ఇవ్వడం లేదు. హత్య చేసినప్పుడు ఉపయోగించిన ఆయుధాలు, బట్టలు అక్కడే స్వాధీనం చేసుకున్నట్టు ప్రచారం జరుగుతోంది. అయితే వీరిని సీక్రెట్?ప్లేస్?లో ఇంటరాగేషన్? చేస్తున్నారని విశ్వసనీయ వర్గాలు చెబుతుండగా, పోలీసులు మాత్రం అలాంటిదేమీ లేదంటున్నారు. ఒకవేళ అరెస్ట్ చేసినట్టు చూపిస్తే 24 గంటల్లో కోర్టులో ప్రవేశపెట్టాల్సి ఉంటుంది కాబట్టి బయటకు పొక్కనీయడం లేదంటున్నారు. కాగా, కృష్ణయ్య హత్య కేసులో మండలంలోని ఓ టీఆర్ఎస్‌లీడర్ కు సంబంధం ఉందేమో అన్న అనుమానంతో పోలీసులు గురువారం ఆయన ఇంట్లో సోదాలు చేశారు. పోలీసులు మాత్రం తనిఖీల విషయాన్ని కొట్టిపారేస్తున్నారు.



# రాజస్థాన్‌లో సవాల్ విసురుతున్న ఆప్

**రానున్న అన్ని రాష్ట్రాల ఎన్నికల్లోనూ ఆప్ కీలకం**

**బిజెపికి ప్రతిష్టాత్మకంగా పలు రాష్ట్రాల ఎన్నికలు**

**న్యూఢిల్లీ, ఆగస్ట్22(సమ సమాజం):** ఢిల్లీ, పంజాబ్‌లో తిరుగలేని విజయాలను సొంత చేసుకున్న ఆప్ గుజరాత్‌ను ప్రభావితం చేసే ప్రమాదం ఉంటుందని పసరిశీలకులతో పాటు బిజెపి నేతలు కూడా అంచనా వేస్తున్నారు. అరవింద్ కేజ్రీవాల్ వ్యవహార శైలిపై ప్రజల్లో నమ్మకాలు పెరుగుతున్నాయి. మోడీ వ్యవహార శైలితో పోలిస్తే ఆప్ ప్రజలకు దగ్గరవుతోంది. గుజరాత్‌లో 1995 నుంచి వరుసగా ఆరుసార్లు విజయం సాధిస్తూ వచ్చిన బీజేపీ ఈ ఏడాది చివరలో ఏడోసారి ఎన్నికలను ఎదుర్కొబోతున్నది. వరుసగా ఆరుసార్లు గెలిచి నప్పటికీ వచ్చే ఎన్నికల ఫలితాలు ఎలా ఉంటాయోనని ఆ పార్టీ నేతల్లో జంకు కనిపిస్తున్నది. ఆప్ కూడా ఇక బిజెపితో అమీతుమీకి సిద్ధం అవుతోంది. బిజెపిని దెబ్బకొట్టగలిగే సత్తా మకు మా÷-తరమే ఉందన్న భావనను ప్రజల్లో కలిగిస్తోంది. ఇకపోతే మరో ఏడాదిన్నరలో ఏడు రాష్ట్రాలలో అసెంబ్లీ ఎన్నికలు జరుగబోతున్నాయి. ఈ అసెంబ్లీ ఎన్నికలు 2024లో జరుగబోయే సార్వత్రిక ఎన్నికలకు సెమీ ఫైనల్‌గా భావించాలి. ఈ ఎన్నికల్లో విజయం కీలకం కానుండటంతో అవి బీజేపీకి పరీక్ష కానున్నాయి. ఈ ఏడాది చివరలో గుజరాత్, హిమాచల్‌ప్రదేశ్, వచ్చే ఏడాది కర్ణాటక, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, తెలంగాణ అసెంబ్లీలకు ఎన్నికలు జరుగనున్నాయి. గుజరాత్ ప్రధాని నరేంద్ర మోదీ, హోం మంత్రి అమిత్ షాకు, హిమాచల్‌ప్రదేశ్ బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాకు సొంత రాష్ట్రాలు కావడంతో ఈ ఎన్నికలు బీజేపీకి అగ్నిపరీక్షేనని చెప్పవచ్చు. ఈ రెండు రాష్ట్రాల్లో ఫలితాలు బీజేపీకి ఏ మాత్రం అనుకూలంగా లేకున్నా 2024లో జరుగబోయే సార్వత్రిక ఎన్నికలను ప్రభావితం చేసే ప్రమాదం ఉంటుందని పరిశీలకుల అంచనా. గుజరాత్‌లో 1995 నుంచి వరుసగా ఆరుసార్లు విజయం సాధిస్తూ వచ్చిన బీజేపీ ఈ ఏడాది చివరలో ఏడోసారి ఎన్నికలను ఎదుర్కొబోతున్నది. వరుసగా ఆరుసార్లు గెలిచినప్పటికీ వచ్చే ఎన్నికల్లో ఫలితాలు ఎలా ఉంటాయోనని భయం వెన్నాడుతోంది. 2017లో జరిగిన ఎన్నికలలో బీజేపీ ఆశించినంత మెజార్టీ సాధించలేకపోయింది. అంతకుముందు జరిగిన ఎన్నికల్లో మొత్తం 182 సీట్లకుగాను 127 సీట్లు దక్కించు కున్న బీజేపీ, గత అసెంబ్లీ ఎన్నికలలో బొటాబొటిగా 99 సీట్లు మాత్రమే గెలుచుకున్నది. కాంగ్రెస్ 77 సీట్లను గెలుచుకొని గట్టి పోటీ ఇచ్చింది. బీజేపీకి గట్టి పట్టున్న గుజరాత్‌లో బొటాబొటీ సీట్లు దక్కడంతో ఈ ఏడాది చివరలో జరుగబోయే ఎన్నికల్లో ఫలితం ఎలా ఉంటుందోనని ఆందోళన చెందుతున్నది. పైగా ఆప్ ఇక్కడ వ్యూహాత్మకంగా పావులు కదుపుతోంది. పట్టును పెంచుకునే ప్రయత్నంలో ఉంది. ఈ రాష్ట్రం పార్టీ అగ్రనేతలు, కేంద్ర ప్రభుత్వ అధినేతల సొంత రాష్ట్రం కావడంతో బీజేపీకి మరింత ప్రతిష్ఠాత్మకంగా మారింది. హిమాచల్‌ప్రదేశ్ కూడా బీజేపీకి అత్యంత కీలకమైనదే. బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా సొంత రాష్ట్రం ఇది. కాగా 1990 నుంచి ఇప్పటివరకు జరిగిన ఎన్నికలను విశ్లేషిస్తే హిమాచల్‌ప్రదేశ్‌లో రెండోసారి ఏ పార్టీ కూడా గెలువలేదు. పంజాబ్, ఢిల్లీ రాష్ట్రాలలో పాగా వేసిన అమ్ ఆద్మీ పార్టీ ఈసారి గుజరాత్, హిమాచల్‌ప్రదేశ్‌లలో పోటీకి సన్నద్ధం అవుతున్నది. గతంలో కాంగ్రెస్-బీజేపీకి ముఖాముఖిగా జరిగిన ఎన్నికలలో బీజేపీ గ్టటెక్కినప్పటికీ, త్రిముఖ పోటీలో విజయం సాధించడం ఆషామాషీ కాదని విశ్లేషకులు భావిస్తున్నారు. అలాగే విపక్షాల ధోరణిలో కూడా మార్పు రావచ్చు. కలసికట్టుగా ముందుకు నడిచేందుకు అడుగులు వేసే అవకాశాలు ఉన్నాయి. వచ్చే ఏడాది ఐదు రాష్ట్రాలు మధ్యప్రదేశ్, కర్ణాటక, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, తెలంగాణ అసెంబ్లీలకు ఎన్నికలు జరుగనున్నాయి. తెలంగాణలో 2018లో జరిగిన ఎన్నికలలో బిజెపి ఒకేఒక్క స్థానాన్ని మాత్రం గెలుచుకోగలిగింది. తనరవాత మరిన పరిస్థితుల్లో దుబ్బాక, హుజూరాబాద్‌లో గెలిచి మూడు సీట్లకు పెంచుకున్నది. ఇక మునుగోడులోనే విజయం సాధిస్తామన్న ధీమాలో ఉంది.

# దేశవ్యాప్తంగా బిజెపి వ్యతిరేక పవనాలు

**బిజెపికి వ్యతిరేకంఆ టిఆర్ఎస్ పోరాడుతోంది**

**అందుకే మునుగోడులో మద్దతు ఇచ్చాం**

**బిజెపి గూటి నుంచి రాకుంటే జగన్‌పైనా పోరాడుతాం**

**సిపిఐ నేత నారాయణ హెచ్చరిక**




**అమరావతి, ఆగస్ట్ 22 (సమ సమాజం):** దేశవ్యాప్తంగా బీజేపీకి వ్యతిరేకత మొదలైందని, ఏపీలో మాత్రం అన్ని పార్టీలు బీజేపీతో అంటకాగుతున్నాయని సీపీఐ నేత నారాయణ విమర్శించారు. మోదీ షేక్ హ్యాండ్ ఇస్తేనే చంద్రబాబు మురిసిపోతున్నారని ఎద్దేవా చేశారు. మునుగోడులో టీఆర్ఎస్‌కు మద్దతు ఇవ్వడంపై స్పందించిన నారాయణ.. ఏపీలో పరిస్థితులపై స్పందించారు. టీఆర్ఎస్‌కు సీపీఐకు రాజకీయంగా పెద్ద సంబంధాలు లేకపోయినా.. బీజేపీని అడ్డుకునేందుకే మద్దతు ఇచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. చెప్పులు మోసే బండి సంజయ్ బిజెపిలో ఉండడం సిగ్గుచేటన్నారు. అందుకే టీఆర్ఎస్ బీజేపీని ఎదుర్కొంటుందని ధీమా వ్యక్తం చేశారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో కాంగ్రెస్‌కు బీజేపీని ఎదుర్కొనే పరిస్థితి లేదని ఆయన చెప్పారు. అందుకే మునుగోడు ఉప ఎన్నికల్లో టీఆర్ఎస్ పార్టీకి మద్దతు ఇచ్చిందని స్పష్టత ఇచ్చారు. కేంద్రానికి వ్యతిరేకంగా ఉన్న తొమ్మిది రాష్ట్రాల ప్రభుత్వాలను బీజేపీ కూల్చేసిందని గుర్తుచేశారు. దేశంలో ఎన్‌డీఏ ప్రభుత్వంపై వ్యతిరేకత మొదలైందని, దేశవ్యాప్తంగా బీజేపీ వ్యతిరేక శక్తులను కలిపే పనుల్లో సీపీఐ ఉందని, ఆ క్రమంలోనే టీఆర్ఎస్‌కు మద్దతు ఇస్తున్నట్లు వివరించారు. అయితే, దేశంలో బీజేపీయేతర రాష్ట్రాలు ఎన్‌డీఏకు వ్యతిరేకంగా ఉంటుంటే ఆంధ్రప్రదేశ్‌లో పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయని నారాయణ అన్నారు. పవన్ కల్యాణ్ కూడా బీజేపీ గూటిలోనే ఉన్నారన్నారు. విశాల ప్రయోజనాల కోసం బీజేపీని ఏపీలో పార్టీలు వీడి రావాలని కోరారు. బీజేపీతో వైఎస్సార్‌సీపీ అంటకాగితే.. కచ్చితంగా జగన్‌కి వ్యతిరేకంగా పోరాడుతామని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో ఎవరైతే ఏపీలో బీజేపీ వ్యతిరేకంగా పోరాడుతారో ఆ పార్టీకి మద్దతు ఇస్తామని ఆయన స్పష్టం చేశారు.రుషికొండలో అక్రమ తవ్వకాలు, నిబంధనల ఉల్లంఘన జరుగుతుందంటూ పరిశీలనకు వెళ్లిన సీపీఐ నేత నారాయణను పోలీసులు అడ్డుకున్నారు. రుషికొండ సందర్శనకు తమకు అనుమతి ఇప్పించాలంటూ నారాయణ హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై హైకోర్టులో విచారణ జరిగింది. అనుమతి కోసం పర్యాటక అభివృద్ధి సంస్థకు దరఖాస్తు చేసుకోవాలని ధర్మాసనం ఆదేశించింది. నారాయణ దరఖాస్తును పరిశీలించి అనుమతి ఇవ్వాలని టూరిజం కార్పొరేషన్‌ను హైకోర్టు ఆదేశించింది.

# మిర్యాలగూడ పోస్టాఫీస్ వద్ద ఉద్రిక్తత

**పెన్షన్ల కోసం ఆందోళనకు దిగిన వృద్ధులు**

**మిర్యాలగూడ, ఆగస్ట్22(సమ సమాజం):** నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పోస్ట్ ఆఫీస్ దగ్గర ఉద్రిక్త ఏర్పడింది. వృద్ధాప్య పెన్షన్లు సరైన సమయంలో ఇవ్వడం లేదని వృద్ధులంతా ఆందోళనకు దిగారు. దీంతో పోస్ట్ ఆఫీస్ దగ్గర రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. ప్రతినెలా పోస్ట్ ఆఫీస్ చుట్టూ తిరుగుతూ ఇబ్బందిపడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. సకాలంలో పెన్షన్లు ఇవ్వాలని వృద్ధులు డిమాండ్ చేశారు. కడుపులో మండి ఆకలై అడుగుతున్నాం.. ఎవరూ పట్టించుకుంటలేరు.. ఎమ్మెల్యే దగ్గరకి.. అధికారుల దగ్గరికి పోయినా ప్రయోజనం లేదు.. గంటల తరబడి వేచి ఉన్న వృద్ధులు స్పృహ తప్పి పడిపోతున్నారు.. కొంత మంది అనారోగ్యంతో బాధపడుతూ నానా కష్టాలు పడుతుంటే చాలా బాధగా ఉంది..సగం మందికి..ఇచ్చి మళ్లీ రాపొండి అని అంటున్నారు.. సాయంత్రం వరకు ఉన్నా ఇవ్వడం లేదు.. మళ్లీ రేపు రావాల్నా.. ?.. ఇదేమి న్యాయం.. అంటూ పెన్షన్ దారులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

# దేశంలో కొత్తగా 9531 కరోనా కేసులు



**న్యూఢిల్లీ, ఆగస్ట్22(సమ సమాజం):** దేశంలో కొత్తగా 9531 కరోనా కేసులు నమోదయ్యాయి. దీంతో మొత్తం కేసులు 4,43,48,960కి చేరాయి. ఇందులో 4,37,23,944 మంది బాధితులు వైరస్ నుంచి కోలుకున్నారు. ఇప్పటివరకు 5,27,368 మంది మరణించారు. మరో 97,648 కేసులు యాక్టివ్‌గా ఉన్నాయి. ఆదివారం ఉదయం నుంచి ఇప్పటివరకు 36 మంది కరోనాకు బలవగా, 11,726 మంది కోలుకున్నారు. ఇక మొత్తం కేసుల్లో 0.22 శాతం కేసులు యాక్టివ్‌గా ఉన్నాయని కేంద్ర ఆరోగ్యశాఖ వెల్లడించింది. రికవరీ రేటు 98.59 శాతం, మరణాలు 1.19 శాతంగా ఉన్నాయని పేర్కొన్నది. దేశవ్యాప్తంగా 210.02 కోట్ల కరోనా వ్యాక్సిన్ డోసులను పంపిణీ చేశామని మంత్రిత్వ శాఖ తెలిపింది. గత ఏడు రోజుల్లో 80,579 పాజిటివ్ కేసులు నమోదయ్యాయని ప్రకటించింది.

# భారీ ఎత్తున గంజాయి స్వాధీనం

**అక్రమంగా తరలిస్తున్న ముఠా అరెస్ట్**

**హైదరాబాద్, ఆగస్ట్22(సమ సమాజం):** గంజాయిని అక్రమంగా తరలిస్తున్న ముఠాను రాచకొండ పోలీసులు పట్టుకున్నారు. వారి నుంచి 590 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. రాచకొండ సీపీ మహేశ్ భగవత్ తెలిపిన వివరాల ప్రకారం... మహారాష్ట్రకు చెందిన పరశురాం తన ముఠా సభ్యులతో కలిసి ఒరిస్సా నుంచి మహారాష్ట్రకు గంజాయిని తరలిస్తున్నాడు. ఇందుకోసం రెండు వాహనాల్లో మొత్తం 590 కిలోల గంజాయిని 104 ప్యాకెట్లుగా చేసి సరఫరా చేస్తున్నాడు. అయితే నిందితులు పెద్ద ఎత్తున గంజాయి తరలిస్తున్నారనే సమాచారాన్ని అందుకున్న ఎల్?బీ నగర్ ఎస్‌ఓటీ పోలీసులు, అబ్దుల్లాపూర్ మెట్ పోలీసులు పక్కా ఎ÷-లాన్ తో రైడ్ చేసి నిందితులను అరెస్ట్ చేశారు. వారి నుంచి గంజాయితో పాటు రెండు కార్లు, 8 సెల్ ఫోన్లు, 1900 నగదు స్వాధీనం చేసుకున్నారు. అదే విధంగా మధ్యవర్తిగా వ్యవహరిస్తున్న సూర్యాపేటకి చెందిన సాయికుమార్ ను కూడా పోలీసులు అరెస్ట్ చేశారు. మొత్తం ఆరుగురు నిందితులను అరెస్ట్ చేశామని, మరో ముగ్గురు పరారీలో ఉన్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

Edited, Printed, Published & owned by **GOSUKONDA PRUDHVIRAJU**, Published From, H.No. 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, TELANGANA,
Printed at **Panidhar PUBLICATIONS**. H.NO: 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, Editor: **GOSUKONDA PRUDHVIRAJU**,